తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
29 అక్టోబర్ 2024
సంపుటి : 02
సంచిక : 133
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

- రంగారెడ్డి కలెక్టర్‌గా నారాయణరెడ్డి
- నల్గొండ జిల్లా కలెక్టర్‌గా త్రిపాఠి
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా హనుమంతరావు


హైదరాబాద్,
తెలంగాణలో భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రంగారెడ్డి కలెక్టర్‌గా నారాయణరెడ్డి, నల్గొండ జిల్లా కలెక్టర్‌గా త్రిపాఠి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌గా హనుమంతరావు నియమితులయ్యారు. బదిలీ అయిన ఐఏఎస్‌ల వివరాలను పరిశీలిస్తే.. టి.కె.శ్రీదేవి - -మిగతా 3 లో



## ఆగని బెటాలియన్ పోలీసుల నిరసన

- సచివాలయముట్టడికి యత్నం
- తమ సమస్యలను తీర్చాలని బెటాలియన్ కానిస్టేబుళ్లు
- పలువురిని అరెస్ట్ చేసిన పోలీసులు
- ఒకే రోజు 39 మందిని సస్పెన్షన్

తరంగాలు హైదరాబాద్,
రాష్ట్రమంతటా ఒకే పోలీస్ విధానం అమలు చేయాలంటూ నిరసన తెలుపుతున్న టీజీఎస్పీ కానిస్టేబుళ్లను సచివాలయ ముట్టడికి యత్నించారు. రాష్ట్ర నలుమూలల నుంచి నగరానికి వచ్చిన బెటాలియన్ కానిస్టేబుళ్లు సోమవారం ఉదయం సచివాలయం వద్దకు బయలుదేరారు. శాంతియుతంగా నిరసన తెలుపుతూ వస్తున్న వారిని ఎన్టీఆర్ స్టేడియం వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా బెటాలియన్ కానిస్టేబుళ్లు తమ ఆవేదనను వెళ్లగక్కారు. సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ జితేందర్ తమను పిలిచి చర్చలు జరపాలని డిమాండ్
-మిగతా 3 లో



## ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది

- గుజరాత్ పర్యటనలో ప్రధాని మోడీ


వదోధర,
ప్రపంచం మొత్తం నేడు భారతదేశం వైపు చూస్తోందని, పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వివిధ దేశాల నేతలు మనకు స్నేహ హస్తం అందించేందుకు ఆశగా ఎదురు చూస్తున్నాయని ఆయన చెప్పుకొచ్చారు. గుజరాత్‌లోని అమ్రేలి జిల్లా లాతీ ప్రాంతంలో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. ఈ సందర్భంగా రూ.4,800 కోట్లతో పెద్దఎత్తున అభివృద్ధి పనులను మోదీ ప్రారంభించారు. భారతదేశంలో ఉన్న విస్తృత అవకాశాలపై ఇప్పుడు ప్రపంచ దేశాలు చర్చిస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. మనం అంతర్జాతీయ వేదికలపై మాట్లాడుతుంటే పలు దేశాలు ఎంతో ఆతృతగా వింటున్నాయని చెప్పారు. ఇటీవల రష్యాలో జరిగిన బ్రిక్స్ సదస్సులో పాల్గొన్న దేశాలు మనతో చేతులు కలిపేందుకు, భాగస్వామం అయ్యేందుకు ఉవిళ్లూరుతున్నాయని ప్రధాని చెప్పుకొచ్చారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టే అవకాశాలపై ప్రతీ దేశం తమను అడుగుతున్నాయని తెలిపారు. ప్రపంచ
-మిగతా 3 లో

## రాజ్ పాకాలకు రెండ్రోజుల సమయం ఇవ్వండి

- జన్వాడ ఫామ్‌హౌజ్ కేసులో హైకోర్టులో విచారణ
- విచారణకు హాజరు కాని విజయ్ మద్దూరి
- తన ఫోన్ బదులు మరొకరి ఫోన్ ఇచ్చిన విజయ్
- కేటీఆర్ సతీమణిని విచారించిన పోలీసులు



తరంగాలు హైదరాబాద్,
జన్వాడ ఫామ్ హౌస్ కేసుకు సంబంధించి కేటీఆర్ బామ్మర్ది రాజ్‌పాకాల దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. విచారణకు హాజరయ్యేందుకు -మిగతా 3 లో



## వచ్చే ఏడాది నుంచి జనాభా లెక్కలు షురు

- 2026 కొనసాగనున్న ప్రక్రియ
- చివరిసారిగా 2011లో లెక్కలు


తరంగాలు న్యూఢిల్లీ,
దేశంలో జనగణన జరపాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ ప్రక్రియ 2025లో ప్రారంభం అవుతుందని సంబంధిత వర్గాలు సోమవారం వెల్లడించాయి. ఇది 2026 వరకూ కొనసాగనున్నట్లు పేర్కొన్నాయి. ఈ ప్రక్రియ అనంతరం లోక్‌సభ స్థానాల విభజన ప్రక్రియ ఉంటుందని తెలిపాయి. అది 2028కి ముగుస్తుందని వెల్లడించాయి. జనగణన పూర్తి కావడానికి -మిగతా 3 లో



## సీఎం రేవంత్ ఇంటివద్ద భద్రతా మార్పులు

- బెటాలియన్ పోలీస్ సిబ్బందిని తొలగింపు
- ఆర్మ్‌డ్ రిజర్వ్ సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు
- సీఎం సెక్యూరిటీ వింగ్ కీలక నిర్ణయం

తరంగాలు హైదరాబాద్,
జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం వద్ద భద్రతా ఏర్పాట్లలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఇప్పటివరకు సీఎం ఇంటివద్ద బందోబస్తు విధులు నిర్వహించిన బెటాలియన్ పోలీస్ సిబ్బందిని సీఎం సెక్యూరిటీ వింగ్ తప్పించింది. వారి స్థానంలో ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) సిబ్బందితో భద్రత కల్పించింది. సీఎం ఇంటికి మూడు వైపులా ఉన్న 22 మంది టీజీఎస్‌పీ సిబ్బందిని
-మిగతా 3 లో



## తాజ్ హొటల్‌కు బాంబు బెదిరింపు

- పోలీసులకు సమాచారం ఇచ్చిన హొటల్ యాజమాన్యం

న్యూఢిల్లీ,
విమానాలకు బాంబు బెదిరింపులతో ఇప్పటికే ఆందోళన నెలకొనగా, తాజాగా హొటళ్లకు కూడా బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపుతున్నది. ఆదివారం తిరుపతి, రాజ్‌కోట్, కోల్‌కతా, లక్నోలోని ప్రముఖ హొటళ్లకు ఈ-మెయిళ్ల ద్వారా బాంబు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా లక్నోలోని ఓ ఫైవ్ స్టార్ హొటల్‌కు కూడా
-మిగతా 3 లో

## రేవంత్ పాలనలో రోడ్డెక్కనిది ఎవరు

- 11 నెలల పాలనలో అన్నీ మోసలే
- నిరుద్యోగులకు భృతి లేదు..నియామకాలు లేవు
- ఫీజు రియంబర్స్‌మెంట్..రైతు భరోసా ఎమైంది
- ప్రభుత్వం విఫలమై ప్రతిపక్షంపై దాడి చేస్తోంది
- రేవంత్ పాలనపై హరీష్ రావు మండిపాటు



తరంగాలు హైదరాబాద్,
రేవంత్ రెడ్డి నీ పాలనలో.. మోసం చేయనిది ఎవర్ని..? రోడ్డు మీదకు తీసుకురానిది ఎవర్ని..? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. అన్ని కోణాల్లో ఈ ప్రభుత్వం విఫలమై దిక్కుతోచక ప్రతిపక్షంపై దాడులు చేస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రజాపాలన తొలగిపోయి.. కాంగ్రెస్ పార్టీ వికృతరూపం బట్టబయలైందని
-మిగతా 3 లో

## ఆర్మీ వాహనంపై ఉగ్రవాదుల దాడి


**-ఉగ్రవాది హతం**




**తరంగాలు శ్రీనగర్,**

జమ్ము కశ్మీర్‌లో వరుస ఉగ్రదాడి ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవలే కాలంలో ఆ ప్రాంతంలో ఉగ్రవాదులు రెచ్చిపోతున్నారు. ఎక్కడో ఒకచోట భద్రతా బలగాలపై కాల్పులకు తెగబడుతున్నారు. తాజాగా అఖ్నూర్ సెక్టార్‌లో ఆర్మీ వాహనంపై ఉగ్రవాదులు కాల్పులు జరపడం కలకలం సృష్టించింది. ఆర్మీ అధికారులు తెలిపిన సమాచారం ప్రకారం.. అఖ్నూర్ సెక్టార్ ప్రాంతంలో సోమవారం ఉదయం 7 గంటల సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఆర్మీ వాహనంపై పలు రౌండ్లు కాల్పులు జరిపిన ఉగ్రవాదులు అనంతరం అక్కడి నుంచి పారిపోయారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు.. ఉగ్రవాదుల కోసం భారీ సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో ఓ ఉగ్రవాదిని ఆర్మీ మట్టుబెట్టినట్లు తెలిసింది. దీపావళి సందర్భంగా జమ్ము ప్రాంతంలో విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు జరుగుతోన్న తరుణంలో ఈ ఘటన చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. కాగా, జమ్ముకశ్మీర్ అంతటా.. ముఖ్యంగా లోయలో గత వారంలో జరిగిన కాల్పుల్లో ఇద్దరు సైనికులు సహా కనీసం 12 మంది మరణించారు. అక్టోబర్ 24న, బారాముల్లాలోని గుల్‌మార్గ్ సమీపంలో ఉగ్రవాదులు ఆర్మీ వాహనంపై మెరుపుదాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడిలో ఇద్దరు సైనికులు, ఆర్మీలో పనిచేస్తున్న ఇద్దరు కూలీలు మరణించారు. అంతేకాకుండా గాందర్‌బల్ జిల్లాలో సోన్‌మార్గ్ ప్రాంతంలో జరిగిన కాల్పుల్లో ఓ వైద్యుడు, ఐదుగురు వలస కార్మికులు మృతి చెందారు.


## ఈ యాప్‌తో రహస్య కెమెరాలకు చెక్



**తరంగాలు న్యూఢిల్లీ,**

బెడ్రూం కార్యకలాపాలు ఇటీవల సోషల్ మీడియాకెక్కి పరువును గంగపాలు చేస్తున్నాయి. ఈ ప్రైవేటు కార్యం రహస్య కెమెరాలకు చిక్కడంతో బోల్డన్ని ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. దీంతో మధురంగా ఉండాల్సిన ఏకాంత క్షణాలు చేదు గుళికలుగా మారిపోతున్నాయి. అయితే, ఇకపై ఎలాంటి బెరుకు లేకుండా, తమను ఫొటోలు, వీడియోలు తీస్తారన్న భయం లేకుండా నిశ్చింతగా ఆ మధుర క్షణాలను ఆస్వాదించవచ్చు. ఇందుకోసం జర్మన్ సెక్సువల్ హెల్త్ బ్రాండ్ 'బిల్లీ బాయ్' సరికొత్త యాప్‌ను ఆవిష్కరించింది. కమ్‌డోమ్"గా పిలిచే ఈ యాప్ 'డిజిటల్ కండోమ్"గా వ్యవహరిస్తుంది. ఏకాంతంలో ఉన్నప్పుడు స్మార్ట్‌ఫోన్లలోని కెమెరాలు, మైక్రోఫోన్లు పనిచేయకుండా ఈ యాప్ అడ్డుకుంటుంది. ఇకపై ఏకాంతంలో మనకు తెలియకుండా ఆ సీన్లను వీడియోలు, ఫొటోలు తీయడం, ఆడియోను రికార్డు చేయడం జరగదని బిల్లీబాయ్ పేర్కొంది. ఈ యాప్‌ను 30 దేశాల్లో విడుదల చేశారు. ఇది బ్లూటూత్ సాంకేతికతతో సమీపంలోని స్మార్ట్‌ఫోన్లను నిర్వీర్యం చేసి ఏకాంతాన్ని ఆహ్లాదంగా మారుస్తుంది. ఎవరైనా వీడియోలు, ఫొటోలు తీయాలనుకున్నా కమ్‌డోమ్ యాప్ వెంటనే రియాక్ట్ అవుతుంది. అలారం మోగి యూజర్లను అప్రమత్తం చేస్తుంది.

## భువనగిరిలో రిమాండ్ ఖైదీ పరార్ ?



**తరంగాలు యాదాద్రి భువనగిరి,**

భువనగిరి సబ్ జైలు రిమాండ్ ఖైదీ భువనగిరి ప్రభుత్వ హాస్పిటల్ నుంచి పరారయ్యాడు. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. ఈనెల 17వ తేదీన భువనగిరి పట్టణ పోలీస్ స్టేషన్లో ఫోక్సో కేసులో మహ్మద్ ఖాజా ఖాన్ అనే వ్యక్తిని జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా భువనగిరి సబ్ జైలుకు తరలించారు. 22వ తేదీన మెడికల్ చెక్ అప్ నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్‌కు తీసుకువెళ్లిన సమయంలో పోలీసుల కళ్లు కప్పి పరారయ్యాడు. పరారైన ఖైదీ విషయం బయటకి రాకుండా జైలు సిబ్బంది జాగ్రత్తపడ్డట్లు సమాచారం. అనంతరం ఖైదీని పట్టుకొని సబ్ జైలుకు తరలించారు.

# 'గగన్‌యాన్' మిషన్‌పై ఇస్రో కీలక అప్‌డేట్



**తరంగాలు న్యూఢిల్లీ,**

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో చైర్మన్ సోమనాథ్ కీలక ప్రకటన చేశారు. అంతరిక్షానికి మినిషిని పంపించే లక్ష్యంగా నిర్దేశించుకున్న మొట్టమొదటి మానవ సహిత మిషన్ 'గగన్‌యాన్' మిషన్‌కు సంబంధించి కీలక అప్‌డేట్ ఇచ్చారు. ముందుగా అనుకున్నట్లు 2025లో కాకుండా.. ఈ మిషన్‌ను 2026లో చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఆల్ ఇండియా రేడియోలో సర్దార్ పటేల్ మెమోరియల్ లెక్చర్ సందర్భంగా సోమనాథ్ ఈ కొత్త షెడ్యూల్‌ను వెల్లడించారు. చంద్రయాన్-3, మిషన్ ఆదిత్య ప్రయోగాలను విజయవంతంగా నిర్వహించి సరికొత్త చరిత్ర సృష్టించిన ఇస్రో ఆ ఊపుతో.. తొలిసారిగా మానవులను అంతరిక్షంలోకి పంపే గనన్‌యాన్ యాత్రను చేపట్టేందుకు సిద్ధమైన విషయం తెలిసిందే. నలుగురు వ్యోమగాములను అంతరిక్షంలోకి మూడు రోజుల పాటు పంపి, సురక్షితంగా వారిని భూమిపైకి తేవడమే ఈ మిషన్ లక్ష్యం. ఆగస్టులో చంద్రయాన్-3 విజయవంతం తర్వాత తదుపరి మిషన్ అయిన గగన్‌యాన్ కోసం సిబ్బంది రేయింబవళ్లు చేసిన కృషితో ఈ మిషన్ సిద్ధమవుతున్నట్లు ఇస్రో చీఫ్ ఇటీవలే వెల్లడించారు. గగన్‌యాన్ మిషన్‌లో ఇస్రో వ్యోమగాములను అంతరిక్షంలోకి పంపనున్నది. ముగ్గురు వ్యోమగాములను దాదాపు 400 కిలోమీటర్ల ఎత్తయిన కక్ష్యలోకి చేర్చి.. తిరిగి వారిని భూమిపైకి తీసుకురావాలని నిర్ణయించింది. ఈ ప్రయోగం మూడు రోజులపాటు జరుగనున్నది. వ్యోమగాములు తిరుగు ప్రయాణంలో సముద్రంపై సురక్షితంగా దిగాల్సి ఉంటుంది. వాస్తవానికి 2022లోనే ప్రాజెక్టు చేపట్టాల్సి ఉండగా.. కరోనా కారణంగా వాయితా పడుతూ వచ్చింది. ఇస్రో చేపట్టిన ఈ మిషన్ విజయవంతమైతే అమెరికా, చైనా, సోవియట్ యూనియన్ తర్వాత ఈ ఘనత సాధించిన నాలుగో దేశంగా భారత్ అవతరించనున్నది. మరోవైపు రానున్న సంవత్సరాల్లో భారత్ చేపట్టనున్న అంతరిక్ష యాత్రల వివరాలను కూడా సోమనాథ్ వెల్లడించారు. శాంపిల్ రిటర్న్ మిషన్ చంద్రయాన్-4 2028లో ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఇక భారత్-అమెరికా సంయుక్తంగా చేపట్ట దలచిన నిసార్ మిషన్‌పై కూడా సోమనాథ్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. ఈ మిషన్‌ను వచ్చే ఏడాది అంటే 2025లోనే ప్రారంభించే అవకాశం ఉందని తెలిపారు. జపాన్ అంతరిక్ష పరిశోధన సంస్థ జగ్జాతో చంద్రయాన్-5 మిషన్ ప్రయోగం చేపట్టనున్నామని, ఇది మూన్-ల్యాండింగ్ మిషన్ అని వివరించారు. ఈ మిషన్ అసలు పేరు లుపెక్స్ లేదా 'లునార్ పోలార్ ఎక్స్‌ప్లోరేషన్' అని చెప్పారు. అయితే ఈ ప్రయోగాన్ని ఎప్పుడు చేపడతారన్న సమయాన్ని ఆయన వెల్లడించలేదు. అయితే ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం 2025లో ఈ ప్రయోగం చేపట్టాల్సి ఉంటుంది. కానీ ఇప్పుడు ఆ ప్రాజెక్టుని చంద్రయాన్-5గా సోమనాథ్ పేర్కొన్నారు కాబట్టి చంద్రయాన్-4 పూర్తయిన తర్వాత 2028లో చేపట్టే సూచనలు కనిపిస్తున్నాయి.

# 400కుపైగా విమానాలకు బాంబు బెదిరింపులు

**-అప్రమత్తమైన జాతీయ దర్యాప్తు సంస్థ**




**తరంగాలు న్యూఢిల్లీ,**

దేశంలో ఇటీవలే వరుస బాంబు బెదిరింపు ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా విమానాలకు ఇలాంటి బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. రెండు వారాల వ్యవధిలోనే ఏకంగా 400కుపైగా విమానాలకు ఇలాంటి బెదిరింపులు వచ్చాయి. ఈ నేపథ్యంలో జాతీయ దర్యాప్తు సంస్థ అప్రమత్తమైంది. దేశ వ్యాప్తంగా అన్ని విమానాశ్రయాల్లో భద్రతా చర్యలను ముమ్మరం చేసింది. ఇలాంటి ఘటనలను పరిష్కరించడానికి ఎన్ఐఏ సైబర్ విభాగం బెదిరింపు కాల్స్‌పై సమగ్ర విశ్లేషణ ప్రారంభించింది. బెదిరింపు కాల్స్‌కు వెనుక ఉన్న ఉద్దేశాలను తెలుసుకునే పనిలో పడింది. ఇతర భద్రతా సంస్థలతో కలిసి బెదిరింపు కాల్స్‌పై విచారణ చేపడుతోంది. ప్రధాన విమానాశ్రయాల్లో బాంబ్ థ్రెట్ అసెస్‌మెంట్ కమిటీ బృందాన్ని మోహరించింది. బెదిరింపులు, అత్యవసర పరిస్థితుల్లో ప్రతిస్పందించేలా ఈ బృందం శిక్షణ ఇస్తుంది. అంతేకాదు విమానాశ్రయాల్లో భద్రతా మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరుస్తుంది. గత కొన్ని రోజులుగా ఇండిగో, ఎయిర్ ఇండియా సహా వందలాది విమానాలకు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. రోజులో కనీసం వంద విమానాలకు ఇలాంటి బెదిరింపు కాల్స్, మెయిల్స్ రావడం ఆందోళన కలిగిస్తోంది. ఈ కారణంగా విమానాలు ఆలస్యం కావడానికి తోడు.. ప్రయాణికుల్లో తీవ్ర భయాలు నెలకొంటున్నాయి. అదే సమయంలో విమానయాన సంస్థలు భారీగా నష్టపోవాల్సిన పరిస్థితి. 'విమానంలో బాంబు పెట్టాం' అని దుండగులు, ఆకతాయిలు పంపిస్తున్న హెచ్చరికలతో విమానాశ్రయాల్లో హైరానా నెలకొంటున్నది. ఏ విమానానికి బాంబు బెదిరింపు వచ్చినా కచ్చితంగా బాంబు థ్రెట్ అసెస్‌మెంట్ కమిటీ(బీటీఏసీ) ప్రొటోకాల్, అంతర్జాతీయ మార్గదర్శకాల ప్రకారం తనిఖీల ప్రక్రియను చేపట్టాల్సిందే. దీంతో అనేక విమానాలు ఆలస్యమవుతున్నాయి. అప్పటికే ప్రయాణంలో ఉన్న విమానాలను ఉన్నపళంగా వేర్వేరు విమానాశ్రయాలకు దారి మళ్లించాల్సి వస్తున్నది. ఫలితంగా విమానయాన సంస్థలు నష్టపోతున్నాయి. గత తొమ్మిది రోజుల్లో వచ్చిన బాంబు బెదిరింపులకు విమానయాన సంస్థలు దాదాపుగా 600 కోట్లకుపైగా నష్టపోయి ఉంటాయని గతంలో ఓ విమానయాన సంస్థలో పని చేసిన ఓ అధికారి తెలిపారు. సాధారణంగా ఒక డొమెస్టిక్ విమాన సర్వీసుకు అంతరాయం కలిగితే సగటున రూ. 1.5 కోట్లు నష్టం వస్తుందని, అంతర్జాతీయ విమానానికి ఇది దాదాపు రూ. 3.5 కోట్ల వరకు ఉండొచ్చనే అంచనాలు ఉన్నాయి.

# రక్తదానం చేసిన నక్షత్ర యూత్ సభ్యులు

**- నక్షత్ర యూత్ అసోసియేషన్ సభ్యులను యువత ఆదర్శంగా తీసుకోవాలి**

**-నెక్కొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్....**





**తరంగాలు / నర్సంపేట ఆర్సీ**

నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన కార్యక్రమంలో నెక్కొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్,ఎస్సై మహేందర్ తో కలిసి రక్తదానం నెక్కొండ మండల కేంద్రానికి చెందిన నక్షత్ర యూత్ అసోసియేషన్ సభ్యులురక్త దానం చేశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్,ఎస్సై మహేందర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పోలీసు వారు నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో గత మూడు సంవత్సరాలుగా పాల్గొంటూ రక్తదానం చేస్తున్న నక్షత్ర యూత్ సభ్యులని నెక్కొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్ ,ఎస్ఐ మహేందర్రెడ్డి,నర్సంపేట కోర్టు ఏజీపి బండి శివకుమార్ లు అభినందించారు.ప్రాణం విలువ తెలిసిన వారే రక్తదానం చేస్తారంటూ నక్షత్ర యూత్ సభ్యులను కొనియాడారు. నెక్కొండ మండల యువకులంతా నక్షత్ర యూత్ వారిని ఆదర్శంగా తీసుకోవాలని యువతకి సూచించారు.ఈ కార్యక్రమంలో నక్షత్ర యూత్ అధ్యక్షులు సింగం అరుణ్, గంద్రకోటి నరేందర్,మోతె విక్కి, బైరు రజనీకాంత్,బొల్ల రంజిత్ యాదవ్,కొంగర దినేష్, ఎండి నజీర్,తదితరులు పాల్గొన్నారు.

## వేణుస్వామిపై చర్యలు తీసుకోండి

**-మహిళాకమిషన్‌కు హైకోర్టు ఆదేశాలు**

**-స్టే ఎత్తివేస్తూ ఉత్తర్వులు**



**హైదరాబాద్, తరంగాలు**

అక్కినేని-నాగచైతన్య శోభిత ధూళిపాళ్ల వైవాహిక జీవితం సక్రమంగా సాగదంటూ జాతకం చెప్పిన వేణుస్వామి చిక్కుల్లో పడ్డారు. నాగచైతన్య- శోభిత నిశ్చితార్థం చేసుకున్న రోజునే రంగంలోకి దిగిన వేణుస్వామి మూడేళ్లలో వీరిద్దరూ విడిపోతారని జోస్యం చెప్పారు. మరో మహిళ ప్రమేయం కారణంగా 2027లో ఈ జంట విడిపోతారని అంచనా వేసి వివాదానికి తెరలేపారు. ఈ మేరకు వీరిద్దరి జాతకాలను వేణుస్వామి విశ్లేషణ చేసిన వీడియో బాగా వైరల్ అయ్యింది. దీనిపై తెలుగు ఫిల్మ్ జర్న లిస్ట్ అసోసియేషన్, తెలుగు ఫిల్మ్ డిజిటల్ మీడియా అసోసి యేషన్ ఆధ్వర్యంలో కొంతమంది జర్నలిస్టులు.. మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేసింది తెలిసిందే. అయితే కమిషన్‌కు ఆ అధికారం లేదంటూ వేణు స్వామి స్టే తెచ్చుకున్నారు. అయితే సోమవారం ఆ స్టే ఎత్తివేస్తూ మహిళా కమిషన్‌కు పూర్తి అధికారాలు ఉన్నాయని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. వారం రోజుల్లో వేణుస్వామిపై తదుపరి చర్యలు తీసుకోవాలని మహిళా కమిషన్‌కు హైకోర్టు ఆదేశించింది. ఈ నేపథ్యంలో వేణు స్వామిపై ఎటువంటి చర్యలు తీసుకుంటారనేది ఆసక్తిగా మారింది. గత ఆగస్టులో తెలుగు ఫిల్మ్ జర్న లిస్ట్ అసోసియేషన్, తెలుగు ఫిల్మ్ డిజిటల్ మీడియా అసోసియేషన్ ఆధ్వర్యంలో.. కొంతమంది జర్నలిస్టులు.. మహిళా కమిషన్ కు ఫిర్యాదు చేశారు.

# ఆగని బెటాలియన్ పోలీసుల నిరసన

(మొదటి తరువాయి)

చేశారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డే ఏక్ పోలీస్‌చేస్తానని వందసార్లు చెప్పాడని ఓ బెటాలియన్ కానిస్టేబుల్ గుర్తుచేశారు. కానీ ఇప్పుడు తమను కనీసం కలవడం లేదని అన్నారు. ఒక రివ్యూ మీటింగ్ పెట్టి మా సమస్యను తీర్చే సమయం కూడా లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన చేతగాక అన్ని వ్యవస్థలను నాశనం చేస్తూ.. న్యాయం చేయాలని అడిగిన వారిని అరెస్టులు చేయించడమేనా ప్రజా పాలన అని నిలదీశారు. తమ సమస్యలను తీర్చాలని బెటాలియన్ కానిస్టేబుళ్లు, వారి కుటుంబసభ్యులు కొద్దిరోజులుగా చేస్తున్న ఆందోళనలు రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్నాయి. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలోనే శనివారం భార్యాపిల్లలతో రోడెక్కిన కానిస్టేబుళ్లపై తెలంగాణ పోలీసు శాఖ క్రమశిక్షణా చర్యల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బెటాలియన్లలో ఒకే రోజు 39 మందిని సస్పెన్షన్ చేస్తూ అర్ధరాత్రి వేళ ఉత్తర్వులు ఇచ్చింది. తమ సహోద్యోగులు సస్పెన్షన్ గురికావడంతో వారికి బెటాలియన్ కానిస్టేబుళ్లంతా బాసటగా నిలిచారు. ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ సస్పెన్షన్‌ను వెనక్కి తీసుకోవాలని బెటాలియన్ల ముట్టడి చేపట్టారు. గంటలకొద్దీ బెటాలియన్ ముఖద్వారం వద్ద నిరసన చేపట్టినా.. కమాండెంట్ పట్టించుకోకపోవడంతో పట్టరాని కోపంతో రోడెక్కారు. అనంతరం రాత్రి వేళ కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేపట్టారు. అయినప్పటికీ సర్కారులో చలనం రాకపోవడంతో ఉద్యమ కార్యాచరణ ప్రకారం సోమవారం సచివాలయ ముట్టడికి పిలుపునిచ్చారు. బెటాలియన్ కానిస్టేబుళ్లు సెక్రటేరియట్ ముట్టడికి పిలుపునివ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సెక్రటేరియట్ వద్ద భద్రత కట్టుదిట్టం చేశారు. సచివాలయం చుట్టూ భారీగా పోలీసులను మోహరించారు. పరిపాలన సౌధం చుట్టూ 163 సెక్షన్ విధించారు. సెక్రటేరియట్ పార్కింగ్ గ్రౌండ్‌లో సుమారు 200 మంది సిబ్బందిని మోహరించారు. ఎన్టీఆర్ స్టేడియం వద్ద పోలీసు వాహనాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచారు. కాగా, వీడియోలు తీయడానికి మీడియాకు అనుమతి లేదని పోలీసులు చెబుతున్నారు.

# వచ్చే ఏడాది నుంచి జనాభా లెక్కలు షురు

(మొదటి తరువాయి)

దాదాపు 18 నెలల సమయం పడుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. హోంశాఖ ఈ ప్రక్రియకు నేతృత్వం వహించనున్నది. 2026లో ప్రభుత్వం గణాంకాలను వెల్లడించే అవకాశం ఉందని సమాచారం. ప్రధానమంత్రి కార్యాలయం తుది అనుమతులు రాగానే జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభం కాబోతున్నట్టు ప్రభుత్వ అధికారులను ఉటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంటోంది. కాగా, ఇప్పటికే జనాభాలో చైనాను భారత్ దాటిపోయి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా మారిందని గత ఏడాది ఐక్యరాజ్యసమితి నివేదిక పేర్కొన్న విషయం తెలిసిందే. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-82, ఆర్టికల్-170 ల ప్రకారం దేశంలో ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనగణన జరగాలి. జనాభా నిష్పత్తి ఆధారంగా లోక్‌సభ, విధానసభ సరిహద్దులను నిర్ణయించాలి. ఆ తర్వాత రిజర్వేషన్లు మారుస్తూ నియోజకవర్గాల సంఖ్యను నిర్ణయించడానికి పునర్విభజన కమిషన్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఇది ఒక చట్టబద్ధ సంస్థ. దేశంలో అన్ని ప్రాంతాలకు, కులాలకు సమన్యాయం చేయడం దీని ప్రధాన ఉద్దేశం. కానీ గడచిన 50 ఏండ్లుగా నియోజకవర్గాల విభజన జరగలేదు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయి ఇక చివరిసారిగా 2011లో జనగణన చేపట్టారు. ఆ తర్వాత 2021లో జరగాల్సి ఉన్నప్పటికీ కొవిడ్ మహమ్మారి కారణంగా వాయిదా పడింది. ఆ తర్వాత మహమ్మారి ప్రభావం తగ్గినప్పటికీ జనగణనపై కేంద్రం దృష్టి సారించలేదు. దీంతో ప్రభుత్వంపై అనేక విమర్శలు వచ్చాయి. జనగణన జరగకపోవడం వల్ల ఆర్థిక డాటా, ద్రవ్యోల్బణం, ఉద్యోగాలకు సంబంధించిన సమాచార నాణ్యతపై ప్రభావం పడుతున్నదని పలువురు ఆర్థికవేత్తలు కూడా పేర్కొన్నారు. ఇప్పటివరకు ఈ లెక్కలన్నీ 2011 జనాభా లెక్కల ఆధారంగా చేస్తూ రావడం వల్ల దేశంలో అసలైన పరిస్థితులు ప్రతిబింబించడం లేదని అభిప్రాయపడ్డారు. దీంతో ఎట్టకేలకు దిగివచ్చిన ప్రభుత్వం కులగణన చేపట్టేందుకు సిద్ధమవుతోంది.దేశంలో ఇప్పటి వరకు 1952, 1963, 1973, 2002లలో నాలుగుసార్లు నియోజక వర్గాల పునర్విభజన జరిగింది. ఇప్పుడు మనకున్న నియోజకవర్గాల సంఖ్యను 1971 జనాభా లెక్కల ఆధారంగా 1973 లో నిర్ణయించడం జరిగింది. దేశంలో జనాభా పెరుగుదల ప్రమాదకరంగా మారిందని భావించి జనాభా నియంత్రణ జరగాలనే ఉద్దేశంతో 1976లో 42వ రాజ్యాంగ సవరణ చేసి ఈ ప్రక్రియను 2001 వరకు నిలిపివేయడం జరిగింది. 2002లో పునర్విభజన జరపాలని ఎన్డీఏ ప్రభుత్వం భావించింది. కానీ దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని దక్షిణానికి చెందిన భాగస్వామ్య పార్టీలు అడ్డుకోవడం జరిగింది. ఫలితంగా 2026 వరకు నిషేధాన్ని పొడిగించారు.

# రాజ్ పాకాలకు రెండ్రోజుల సమయం ఇవ్వండి

(మొదటి తరువాయి)

రాజ్‌పాకాలకు 2 రోజుల సమయం ఇవ్వాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. జన్వాడ ఫామ్ కేసు విచారణలో ఆధారాలు లభిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసుల తరఫున ఏఏజీ కోర్టుకు తెలపగా.. నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్లాలని న్యాయస్థానం సూచించింది. కాగా, తెలంగాణలో సంచలనం సృష్టించిన జన్వాడ ఫామ్ హౌస్ రేవ్ పార్టీపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల, విజయ్ మద్దూరిని పోలీసులు ఈ కేసులో ఏ1, ఏ2 నిందితులుగా చేర్చారు. ఈ క్రమంలో జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు తనను అక్రమంగా అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారని.. తనను అరెస్ట్ చేయకుండా పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని తెలంగాణ హైకోర్టులో రాజ్ పాకాల లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. పోలీసుల ముందు హాజరయ్యేందుకు రాజ్ పాకాలకు రెండు రోజుల సమయం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. కాగా, జన్వాడ్ ఫామ్ కేసులో కీలక నిందితుడైన రాజ్ పాకాల నివాసం ఓరియన్ విల్లాలో ఆదివారం పోలీసులు సోదాలు చేశారు. అనంతరం పరారీలో ఉన్న రాజ్ పాకాలకు విచారణకు హాజరు కావాలంటూ ఆయన నివాసానికి నోటీసులు అంటించి వెళ్లారు. ఈ క్రమంలోనే రాజ్ పాకాల న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. ఇదిలావుంటే జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ క్రమంలోనే ఫామ్ హౌస్‌లో పార్టీకి హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సతీమణిని పోలీసులు విచారించారు. మరోవైపు.. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న విజయ్ మద్దూరి పోలీసుల దర్యాప్తుకు సహకరించ లేదు. ఆదివారం విచారణకు హాజరైన విజయ్ మద్దూరి.. సోమవారం పోలీసుల దర్యాప్తుకు డుమ్మా కొట్టాడు. జన్వాడ ఫామ్ హౌస్‌లో రైడ్ సమయంలో తన మొబైల్ దాచిపెట్టి మరో మహిళ మొబైల్‌ను విజయ్ మద్దూరి తమకు ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. తన మొబైల్ దొరికితే డ్రగ్స్ లింక్స్ బయటపడతాయన్న భయంతోనే విజయ మద్దూరి వేరే మహిళ ఫోన్ అందజేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దాడుల సమయంలో విజయ్ మద్దూరి సతీమణి ఆయన పక్కనే ఉండగా.. తన సతీమణి నెంబర్ కాకుండా థర్డ్ పర్సన్ నెంబర్‌ను ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. పార్టీలో డబ్బులు కాకుండా కాయిన్స్ రూపంలో పేకాట ఆడినట్లు గుర్తించిన పోలీసులు.. దర్యాప్తులో పేకాట ఆడినట్లు తేలితే మరో కేసు నమోదు చేసే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలుస్తోంది. దాడుల సమయంలో పోలీసుల కంటపడకుండా కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాలా పరార్ అయ్యాడని పోలీసులు తెలిపారు. ఈ కేసులో రాజ్ పాకాలా, విజయ మద్దూరి నోరు మెదిపితే కేసు దర్యాప్తు ముందుకు సాగుతోందంటున్నారు.

# రేవంత్ పాలనలో రోడ్డెక్కనిది ఎవరు

(మొదటి తరువాయి)

తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. ఈ రాష్ట్రంలోని విద్యార్థులను, నిరుద్యగులు, ఉద్యోగులను మోసం చేశారని అన్నారు. 2 లక్షల ఉద్యోగాలను ఏడాదిలో భర్తీ చేస్తానని చెప్పారు. నిరుద్యోగులకు 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని మాయమాటలు చెప్పి నట్టేట ముంచారు. ఇక కాంగ్రెస్ ఏడాది పాలనకు ఒక్క నెల మిగిలింది. కనీసం 10 శాతం అంటే 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చావా..? నిరుద్యోగులను దగా చేశావు. నిరుద్యోగ భృతిపై అసెంబ్లీలో అడిగితే హామీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి మోసపు మాటలు మాట్లాడారు. విద్యార్థులకు భరోసా కార్డు ఇస్తా అన్నావు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ఇప్పటి వరకు కూడా నయా పైసా ఇవ్వలేదు. దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కేసీఆర్ మానవీకోణంలో ఆలోచించి కొనసాగించారు. కకాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు. విద్యార్థుల బతుకులు ఆగం అవుతుంటే.. నీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగులకు మూడు డీఏలు ఇస్తానని మాటిచ్చావు. పెండింగ్‌లో బిల్లులు క్లియర్ చేస్తా అన్నావు. పీఆర్సీ ప్రకటించి వేతనాలు పెంచుతానని ప్రకటించావు. ఇందులో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదు. పీఆర్సీ ఉలుకే లేదు. ఒక్క డీఏ ఇచ్చి దీపావళి పండుగ జరుపుకోండి అంటున్నారు. ఎన్నికలకు ముందు కేసీఆర్ నిర్ణయించిన డీఏనే ఇప్పుడి స్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 15 డీఏలు ఇచ్చింది. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉండే.. కనీసం మూడు అయినా ఇస్తావు అనుకుంటే.. ఒక్క డీఏతో సర్దిపెడుతున్నావు. పీఆర్సీ ఇవ్వక, ఓపీఎస్ అమలు చేయక, 317 జీవో పరిష్కరించకుండా ఉద్యోగులను మోసం చేశారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేశారు. 6 వేల మంది టీచర్లు పదవీ విరమణ పొందారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌లో వారికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. మూడేండ్లకు నాలుగేండ్లకు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది కేవలం రేవంత్ రెడ్డి ప్రభుత్వమే అని హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి వికృతరూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో 11 నెలల రేవంత్ రెడ్డి పాలన చూస్తే ప్రజా పాలన కాదు ప్రజా పీడనగా కనబడుతుంది. ప్రజా పాలన తొలిగిపోయి కాంగ్రెస్ పార్టీ వికృతరూపం బట్టబయటలైంది. ఏ వర్గానికి తామిచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయింది. సీఎం వికృతరూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారు. రాష్ట్రంలో ఎక్కడా చూసినా ధర్నాలతో అట్టుడికి పోతోందని అన్నారు. దర్నాలు చేస్తున్న వారిని చర్చలకు పిలవొచ్చు కదా..? ఎందుకు చర్చలు జరపడం లేదు. ఎందుకు తిరగబడుతున్నారు. నోటికొచ్చినట్టు మాట్లాడడం మాత్రమే ముఖ్యమంత్రికి తెలుసు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై ఎందుకు దృష్టి పెట్టడం లేదు. హామీలు అమలు చేయమంటే నోటికొచ్చినట్టు తిడుతున్నవ్. ఇది సీఎం వైఖరి అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు.

ఒక్క పంటకు కూడా రైతు బంధు లేదు. పదిహేను వేలు కాదు కదా..? ఉన్న పదివేలు కూడా రావడం లేదు. చివరకు పంటలు కొనే దిక్కు లేదని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లు జరగడం లేదు. రూ. 7521కు క్వింటాల్ పత్తి కొంటామని మద్దతు ధర ప్రకటించారు. కానీ రైతులు రూ. 5500కు పత్తి అమ్ముకుంటున్న పరిస్థితి. మద్దతు ధర రాకపోతే ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఉలుకుపలుకు లేదు.

# తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీ

(మొదటి తరువాయి)

పురపాలక శాఖ డైరెక్టర్, మంద మకరందు - సీసీఎల్ఏ ప్రాజెక్టు డైరెక్టర్, జెడ్.కె. హనుమంతులు - పర్యాటకశాఖ డైరెక్టర్, దేవాదాయశాఖ సంచాలకులుగా జెడ్.కె. హనుమంతులకు అదనపు బాధ్యతలు, శశాంక- రాష్ట్ర ప్రాధాన్య ప్రాజెక్టుల కమిషనర్, ఎస్.హరీశ్ - ఐ అండ్ పీఆర్ ప్రత్యేక కమిషనర్, హరీశ్‌కు విపత్తు నిర్వహణశాఖ సంయుక్త కార్యదర్శిగా అదనపు బాధ్యతలు, వినయ్‌కృష్ణారెడ్డి - ఆర్ అండ్ ఆర్ భూసేకరణ కమిషనర్, ఆయేషా మస్రత్ - వైద్య ఆరోగ్యశాఖ సంయుక్త కార్యదర్శి, వాణిజ్య పన్నులశాఖ అదనపు కమిషనర్‌గా నిఖిల్ చక్రవర్తికి అదనపు బాధ్యతలు, కె. చంద్రశేఖర్‌రెడ్డి - డెయిరీ కార్పొరేషన్ ఎండీ, ఎస్. దిలీప్‌కుమార్ - నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్, సోని బాలదేవి - క్రీడాశాఖ సంచాలకులు (అదనపు బాధ్యతలు) కొర్రా లక్ష్మి - రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ ఎండీ, స్టేట్ ఆర్ట్ గ్యాలరీ డైరెక్టర్‌గా కొర్రా లక్ష్మికి అదనపు బాధ్యతలు,ఎన్. క్షితిజ - ఎస్సీ అభివృద్ధి కార్పొరేషన్ ఎండీ, సుభద్రా దేవి - జీహెచ్ఎంసీ అర్బన్ ఫారెస్టీ అదనపు కమిషనర్, జి.జ్ఞానేశ్వర్ - వికారాబాద్ డీఎఫ్ఓగా నియమితులయ్యారు.

## ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది

(మొదటి తరువాయి)

వేదికలపై భారత్ హవా నడుస్తోందని ప్రధాని మోదీ చెప్పారు. ఇటీవల భారత్ పర్యటనకు వచ్చిన జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ స్కోల్జ్ తమ దేశం ప్రతి సంవత్సరం 90వేల మంది భారతీయులకు వీసాలు మంజూరు చేస్తుందని ఢిల్లీ వేదికగా ప్రకటించారని ప్రధాని మోదీ గుర్తు చేశారు. ఈ మేరకు అవకాశాలు పొందేందుకు నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన బాధ్యత దేశ యువతపై ఉందని ఆయన అన్నారు. మనం అభివృద్ధి చెందుతున్న కొద్దీ ప్రపంచ వేదికలపై భారతదేశం ప్రభావం పెరుగుతోందని చెప్పుకొచ్చారు. ప్రపంచం మొత్తం భారతదేశాన్ని కొత్త కోణంలో చూస్తోందని అన్నారు. విదేశీలు ఇండియా సామర్థ్యాన్ని గుర్తించడం ప్రారంభించారని ప్రధాని చెప్పుకొచ్చారు. నేడు ప్రపంచం మొత్తం మనం చెప్పిన ప్రతి విషయాన్ని శ్రద్ధగా వింటోందని మోదీ అన్నారు. మ్రేలి జిల్లాలో 2007లో డెయిరీ కోఆపరేటివ్‌ను ప్రారంభించినప్పుడు దానికి అనుబంధంగా కేవలం 25 గ్రామాలు మాత్రమే ఉన్నాయని ప్రధాని మోదీ అన్నారు. నేడు ఆ సంఖ్య 700లకు చేరుకుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సారథ్యంలో అమ్రేలి జిల్లాలోని ఓడరేవులు బాగా అభివృద్ధి చెందుతున్నాయని చెప్పుకొచ్చారు. గుజరాత్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ చెప్పారు.

## తాజ్ హోటల్‌కు బాంబు బెదిరింపు

(మొదటి తరువాయి)

ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. హజ్రత్‌గంజ్ ప్రాంతంలో ఉన్న తాజ్ హోటల్‌కు సోమవారం ఉదయం ఈ మెయిల్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. గుర్తు తెలియని వ్యక్తులు హోటల్ ఆవరణలో బాంబు పెట్టినట్లు అందులో పేర్కొన్నారు. అప్రమత్తమైన హోటల్ యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. రంగంలోకి దిగిన పోలీసు అధికారులు బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో హోటల్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువూ, పేలుడు పదార్థాలూ లభించలేదని తెలిసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. కోల్‌కతాలోని 10 ప్రముఖ హోటళ్లకు, రాజ్‌కోట్‌లో 10 హోటళ్లకు, లక్నోలో 10 ప్రధాన హోటళ్లకు ఆదివారం ఈ-మెయిల్ ద్వారా బాంబు బెదిరింపులు వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో ఉన్న మూడు హోటళ్లకు శుక్ర, శనివారాల్లో నకిలీ బాంబు బెదిరింపులు వచ్చాయి. హోటళ్లకే కాదు దాదాపు 50 విమానాలకు ఆదివారం బాంబు బెదిరింపులు వచ్చాయి. గడచిన 14 రోజుల్లో 350కిపైగా విమానాలకు నకిలీ బాంబు బెదిరింపులు వచ్చాయి.

## సీఎం రేవంత్ ఇంటివద్ద భద్రతా మార్పులు

(మొదటి తరువాయి)

మార్చి ఏఆర్ సిబ్బందిని నియమించారు. గత కొన్ని రోజులుగా బెటాలియన్ పోలీసులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ఉన్నతాధికారులు ఈ మార్పులు చేశారు. హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర స్పెషల్ పోలీసులు
నిరసనలు చేస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బెటాలియన్ పోలీసుల నిరసనలు, ధర్నాలతో హోరెత్తిస్తుండడంతో ఇంటెలిజెన్స్ పోలీసులు అలర్ట్ అయ్యారు. ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీలో ఉన్నతాధికారులు కీలక మార్పులు చేశారు. ముఖ్యమంత్రి నివాసం వద్ద ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. సమస్యలు పరిష్కరించాలంటూ టీజీఎస్పీ పోలీసులు కుటుంబసభ్యులతో కలిసి పెద్దఎత్తున నిరసనలు చేస్తున్న సంగతి తెలిసిందే. దీంతో నిరసనలు చేస్తూ నిబంధలకు విరుద్ధంగా వ్యవహరించారంటూ క్రమశిక్షణా చర్యల పేరుతో 39 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లను శనివారం నాడు పోలీస్ ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఆదివారం నాడు ఏఆర్ ఎస్సై, మరో హెడ్ కానిస్టేబుల్ సహా ఏకంగా 10 మందిని ఉద్యోగాల నుంచి శాశ్వతంగా తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయినప్పటికీ వీరి ఆందోళనలు మాత్రం ఆగడం లేదు. తమకు వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పించాలని బెటాలియన్ పోలీసులు ఆందోళనలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్ రెడ్డి నివాసం వద్ద ఆర్మ్‌డ్ రిజర్వు పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది జనవరిలోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రతా సిబ్బందిని మార్చివేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అప్పుడు ఉన్న భద్రతా సిబ్బందిలో ఎక్కువ మంది గత సీఎం కేసీఆర్ వద్ద పని చేసిన వారే. అయితే ముఖ్యమంత్రి కార్యాలయం, ఆయనకు సంబంధించిన వ్యక్తిగత, అధికారిక సమాచారం బయటకు వెళ్తోందని మార్పులు చేశారు. పాత వారిని తొలగిస్తూ కొత్త భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేశారు. అయితే సమాచారం బయటకు వెళ్లడంపై సీఎంవో, ఇంటెలిజెన్స్ అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు అప్పుడు భారీగా మార్పులు చేశారు. అలాగే ప్రస్తుతం టీజీఎస్పీ పోలీసుల నిరసనల నేపథ్యంలో ఉన్నతాధికారులు ముందుగానే అప్రమత్తం అయ్యారు.

# భారతీయ జనతా పార్టీ - తెలంగాణ

**-సేవా మహాయజ్ఞం 2024**

**-వ్యాసరచన - పోస్టర్ ప్రజెంటేషన్ బహుమతుల ప్రధానోత్సవం**




**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సేవా మహా యజ్ఞం సేవ పక్షం సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు సేవా కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన,పోస్టర్ ప్రజెంటేషన్ల బహుమతుల ప్రధానోత్సవం స్థానిక బిజెపి జిల్లా కార్యాలయంలో సేవ మహా యజ్ఞం జిల్లా కన్వీనర్ తుమ్మల మురళీధర్ రెడ్డి మరియు సేవ మహా యజ్ఞం కో కన్వీనర్ బట్టు క్రాంతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ 74వ జన్మదినాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్త ప్రచారంలో భాగంగా తెలంగాణా బీజేపీ రాష్ట్రంలో 'సేవా పఖ్వాడా' ని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా పక్షం రోజులు కార్యక్రమంలో భాగంగా గత నెలలో నిర్వహించిన వ్యాసరచన, పోస్టర్ ప్రజెంటేషన్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవం ఇవ్వడం జరిగింది అని విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో,పోటీ పరీక్షల్లో పాల్గొని ఉన్నత విద్యలో విజయకేతనం ఎగురవేయాలని అన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ ఉపాధ్యాయులకు స్థానం లేదా

**-ప్రధాన ఉపాధ్యాయ సంఘాలైన టి పి ఆర్ టి యు, యుటిఎఫ్,టీ జీ పి ఆర్ టి యులను బహిష్కరించాలని బీసీ ఉపాధ్యాయులకు బీసీ నేత లింగంగౌడ్ పిలుపు**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మార్చిలో జరుగనున్న నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అన్ని ఉపాధ్యాయ సంఘాలు అగ్రవర్ణాల అభ్యర్థులనే నియమించడాన్ని ఖండిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ అసమానతలు లేని సమాజం కొరకు పనిచేయాల్సిన ఉపాధ్యాయ సంఘాలు ఒకే వర్గానికి జై కొట్టడం బాధాకరం. ఆయా సంఘాల్లో 80 శాతం బడుగు బలహీన వర్గాలకు చెందిన ఉపాధ్యాయులు ఉండగా ఎవరికి టికెట్ కేటాయించకుండా తమ వారినే ప్రకటించు కోవడం సంఘాల నియంతృత్వనికి నిదర్శనం అన్నారు. తమ సంఘం సామాజిక దృక్పథం తో పని చేస్తాయని చెప్పుకునే సంఘాలు వరుసగా అగ్ర వర్ణాలకే అవకాశం ఇవ్వడం ఉపాధ్యాయ లోకాన్ని మోసం చేయడమే అన్నారు. ఇప్పటికే పీఆర్ టి యు అభ్యర్థి గా పింగళి శ్రీపాల్ రెడ్డి, యుటిఎఫ్ నుండి నర్సిరెడ్డి, టి పిఆర్టియు నుండి హర్షవర్ధన్ రెడ్డి నీ ప్రకటించి ద్వారా వారి ఆధిపత్య వైఖరి బట్టబయలు అయింది అన్నారు. బడుగు బలహీవర్గాలకు చెందిన ఉపాధ్యాయులు బయటికి వచ్చి బీసీ అభ్యర్థి నీ పోటీలో నిలిపి ప్రధాన ఉపాధ్యాయ సంఘాలకు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.

# మైనార్టీ జర్నలిస్టు ఫెడరేషన్ ఆధ్వర్యంలో జాతీయ అవార్డు గ్రహీత వెంకటేష్ కు ఘన సన్మానం



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన సామాజికవేత్త,సీనియర్ జర్నలిస్టు కొడారి వెంకటేష్ కు ఆదివారం రోజున బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు నల్ల రాధ కృష్ణ చేతుల మీదుగా మహాత్మ జ్యోతిబా పూలే జాతియ అవార్డు అందుకున్న సందర్భంగా మైనార్టీ జర్నలిస్టు ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఇంతియాజ్ శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ, భవిష్యత్తులో మరెన్నో అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన,కార్యదర్శి మహమ్మద్ ఇష్టియాక్,జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ,షానూర్,జిల్లా కోశాధికారి ఎండీ,ఖాజా ఫసిఉద్దీన్,జిల్లా సహాయ కార్యదర్శి,షేక్.రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టా హక్కుల సాధనకై రైతులు సన్నద్ధం కావాలి.

**తరంగాలు/నర్సంపేట ఆర్సీ :**
మండలంలోని పాపయ్యపేట గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్ లిస్ట్ శాక మహాసభ సమావేశం బిల్లా భూపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇసంపల్లి బాబు, మండల శాఖ కార్యదర్శి నమిండ్ల స్వామి, పర్వతగిరి మండల శాఖ బాధ్యులు యాకూబ్, మండల శాఖ కార్యవర్గ సభ్యురాలు మొగులోజు శారద,భూక్య సమ్మయ్య నాయక్,ఉప్పరపల్లి గ్రామ శాఖ కార్యదర్శి పరికి మధుకర్ హాజరయ్యారు. అనంతరం ఈసంపల్లి బాబు మాట్లాడుతూ పాపయ్యపేట గ్రామంలో భూ సమస్యలు చాలా ఉన్నాయని,వాటిపై పట్టాహక్కుల సాధనకై రైతులు పోరాటానికి సన్నద్ధం కావాలని అన్నారు. అట్లాగే ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలను నిరంతర ప్రక్రియ అంటూ ప్రభుత్వం విఫలమైందన్నారు. రుణమాఫీ ఇప్పటివరకు పూర్తిగా జరగలేదని ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ప్రభుత్వం అవలంబించడం లేదని,వాటికి వ్యతిరేకంగా పోరాడాలని డిమాండ్ చేశారు. జాతీయ అంతర్జాతీయ విధానంలో మతోన్మాదానికి కేంద్ర ప్రభుత్వం దృష్టి పెడుతుందని తెలిపారు. ఇలాంటి వాటిని ఖండించాలని డిమాండ్ చేశారు. కార్యదర్శి అబ్బదాసి అశోక్ మాట్లాడుతూ గ్రామంలో సర్వే నెంబర్ నుండి 133/127 గురించి తెలిపారు. గ్రామంలో 132/2 లో గల భూములపై రైతులు పట్టా హక్కుల కోసం ఇబ్బందులు పడుతున్నారనీ,




సుద్దరేవుల కట్టు వద్ద రాకపోకల సౌకర్యం లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అక్కడ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి రైతులకు సౌకర్యం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ,ఎస్టీ వారికి సెంటు వ్యవసాయ భూమి కూడా లేదని అట్టివారిని వ్యవసాయ కార్మికులుగా గుర్తించి వారిని ఆదుకోవాలని కోరారు. అనంతరం గ్రామ మహాసభలో నూతన కార్యదర్శిగా తిరిగి అబ్బదాసి అశోక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మొగిలి జనార్ధన్ రెడ్డి చీనూరి యాకయ్య చేనూరి యాకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# వయో వృద్ధులు సమాజానికి అమూల్యమైన సంపద






**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా...**

**తరంగాలు ప్రతినిధి /వరంగల్:**
వయో వృద్ధులు సమాజానికి అమూల్యమైన సంపద అని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. సోమవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన వయో వృద్ధుల సంక్షేమ చట్టం 2007 మరియు నిబంధనలు 2011పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వయో వృద్ధుల అభ్యున్నతికి, వారి సమస్యల పరిష్కారానికి పలు సూచనలు చేస్తూ జిల్లాలో వయో వృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం సమర్ధ అమలుకు అధికారులకు దిశా నిర్ధేశం చేశారు. 2007లో ప్రభుత్వం వయోవృద్ధుల సంరక్షణకు చట్టం అమల్లోకి తీసుకువచ్చిందని కలెక్టర్ తెలిపారు. వయోవృద్ధుల పోషణ మరియు సంరక్షణ చట్టం పై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. వయో వృద్ధుల సమస్యల పరిష్కారార్ధం జిల్లా యంత్రాగం విశేష కృషి చేసి వారికి చేదోడు వాదోడుగా నిలవాలని సూచించారు. సీనియర్ సిటిజన్స్,తమ హక్కులపై అవగాహన కల్గి ఉండేలా సీనియర్ సిటిజన్స్ చట్టంపై విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. వృద్ధాప్యంలో తల్లిదండ్రుల బాధ్యత పిల్లలపై ఉందన్నారు. ఏదైనా సమస్యలు వస్తే టోల్ ఫ్రీ నంబర్ 14567ను సంప్రదించాలని సూచించారు. సీనియర్ సిటిజన్స్ చట్టంపై వచ్చే కేసులను సకాలంలో డిస్పోస్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా హెల్ప్ ఏజ్ ఇండియా రాష్ట్ర సమన్వయకర్త శ్యామ్ చట్టం, భిన్నమైన వృద్ధుల సమస్యలను సెక్షన్స్ ప్రకారం అమలు పై పూర్తి అవగాహన కల్పించి,సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ కృష్ణవేణి, జడ్పీ సీఈఓ రాంరెడ్డి,సంబంధిత విభాగాల జిల్లా అధికారులు,జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజమణి, సిబ్బంది,జిల్లా సీనియర్ సిటిజన్స్ కమిటీ మెంబెర్స్, జిల్లాలోని పలు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
ఇటీవల మతిస్థిమితం లేకుండా తనను తాను గాయపరచుకొని సామాజిక మాధ్యమాల్లో చెక్కర్లు కొట్టిన వ్యక్తి మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రి లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం శనివారం రోజున ఇంటికన్నే గ్రామంలో మతి స్థిమితం లేకుండా తనకు తాను గాయపరచుకున్న వ్యక్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందారు. కాగా మృతుడు అస్సాం రాష్ట్రం,శివ్ సాగర్ జిల్లా,బర్బాం గ్రాంట్ బాగన్ గ్రామానికి చెందిన డుక్కు ఘర్ గా పోలీసులు గుర్తించి,కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.

# పబ్బతి వెంకటయ్య కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మురళి నాయక్



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండల కేంద్రంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు దయాకర్ బంధువు అయినటువంటి పబ్బతి వెంకటయ్య (75) మరణించడంతో వారి పార్థివ దేహానికి మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలు ఆదుకుంటుందని,అదేవిధంగా మనో ధైర్యంతో ముందుకెళ్లాలని ఆధైర్య పాడవద్దని ఆ కుటుంభానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ కందాల కృష్ణ మూర్తి,సీనియర్ నాయకులు తండ వెంకటేశ్వర్లు,రామయ్య,పందిరి రాజు,నలగుర్తి ఉప్పలయ్య,పలుస వెంకన్న,రమేష్,పరిపూర్ణ చారి మరియు వివిధ మండలాల అధ్యక్షులు,యూత్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో వినియోగదారులకు అవగాహన సదస్సు



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**



ఈ రోజు కేసముద్రంలోని ఇంటికన్నె గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో వినియోగదారుల అవగాహన సదస్సు మరియు పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మహబూబ్ బాద్ డీఈ శ్రీ విజయ్ మరియు ఏ డీ ఈ కన్స్ట్రక్షన్ ఎం. ఐలయ్య విద్యుత్ వినియోగం, ప్రమాదాల నివారణ పై రైతులకు అవగాహన కల్పించారు . ప్రతి రైతు విద్యుత్ మోటార్లకు కేపాసిటర్ లను అమర్చుకోవాలని, మోటార్ లకు ఎర్తింగ్ తప్పనిసరి గా చేయాలని ,ఇండ్లలో ఎర్త్ కనెకషన్ మంచిగా ఉండేట్టు చూసుకోవాలని, సర్వీస్ వైర్లు ఇంటిలోని ఇనుప రేకు షెడ్డుకు దూరం ఉండేట్టు చూసుకోవడం ద్వారా ప్రమాదాలు జరగకుండా చూదాలని అయన రైతులను కోరారు. ఆటోమెటిక్ స్టాటర్ల వినియోగంతో ట్రాన్స్ఫర్మార్ లపై ఒకేసారి అధిక లోడ్ పడడంతో అవి కాలిపోయే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ట్రాన్స్ఫర్మర్ ల వద్ద ఏదైనా సమస్య ఉంటే వెంటనే విద్యుత్ సిబ్బందికి తెలపాలని,రైతులు సొంతంగా ట్రాన్స్ఫర్మర్ లు, రిపేర్లు చేయరాదని తెలిపారు. అలాగే ప్రభుత్వ 938 రూపాయలకే నూతన విద్యుత్ కనెక్షన్ మంజూరు చేస్తున్నారని, ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని డిఈ పెరుమాళ్ళ విజయ్ కోరారు. ఈ కార్యక్రమం లో ఏడిఈ మచ్చ ఐలయ్య, ఏఈ రాజు, లైన్మెన్ ఐలేశ్వర్, జెఎల్ఎం. నరేష్ మరియు రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**-పాల్గొన్న ఎ ఎం సి చైర్మన్ చైతన్య రెడ్డి, డి ఆర్ డి ఓ నాగిరెడ్డి**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని కాటేపల్లి, దిలావర్పూర్,ఇక్కుర్తి చామాపూర్(ఆర్ధాశిపల్లి), కదిరేనిగూడెం గ్రామాలలో సోమవారం రోజున ఆలేర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి ,జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి(డి ఆర్ డి ఓ)నాగిరెడ్డి మరియు ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఐనాల చైతన్య మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులందరికి గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశ్యంతో దొడ్డు రకం ఏ గ్రేడ్ ధాన్యంకు 2320/-,సాధారణ రకం (కామన్) గ్రేడ్ కు 2300/- మరియు సన్నరకం ధాన్యంకు అదనంగా 500/- బోనస్ గా మద్దతుగా ధరను ప్రకటించారు అని తెలిపారు. దీనిని రైతులందరు సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. రైతులు తమ పంటను ఐ కె పి వరిధాన్యం కేంద్రాలలోనే అమ్మలని బయటి దళారులకు అమ్మి మోసపోవద్దని తెలిపారు.జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి టి నాగిరెడ్డి మాట్లాడుతూ సన్న ధాన్యం వడ్లను అమ్ముటకు ప్రత్యేకంగా మండలంలోని దిలావర్పూర్, చామపూర్ గ్రామాలలో ప్రత్యేకంగా సెంటర్లను ఏర్పాటు చేసినట్లు, అదేవిదంగా జిల్లాలో ఐకేపీ సెంటర్స్ లో వరిధాన్యం కొనుగోలు చేయుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మదార్ గౌడ్, డైరెక్టర్ పాండురంగం ,ఆత్మకూర్ పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ జంగీర్, తహసీల్దార్ శాంతిలాల్ , ఎంపీడీఓ ఇందిర, ఏపీఎం జి.సత్యనారాయణ,ఎంపీవో చంద్రశఖర్, ఆర్ ఐ వెంకట రామారావు ,సీసీలు మల్లేశం, సంతోష, మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎ కవిత, సెక్రెటరీ మాధవి,పంచాయతీ సెక్రటరీ లు,వి ఓ ఓఎస్ ,వి వో & ఎస్ జి టి మెంబెర్స్, రైతులు పాల్గొన్నారు.

## ఎస్.ఆర్.కె.వి. ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ విద్యాలయం ఉపాధ్యాయులు జూకంటి సిద్ధులు, కడారి పరమేశ్వరిలకు యాదాద్రి భువనగిరి జిల్లా ట్రస్మా జిల్లా స్థాయి అవార్డులు ప్రకటించనైనది. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు యాదగిరి గుట్ట , మైలార్ గూడెం సాయి శివ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్ మధుసూదన్ మాట్లాడుతూ వృత్తులన్నింటిలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని, దేశ భవిష్యత్తును ఉజ్వలమైన స్థితికి తీసుకెళ్ళేది ఉపాధ్యాయులేనంటు, అంకిత భావంతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ఉత్తమ ఉపాధ్యయులందరిని అభినందించి అవార్డులు అందజేసారు. జిల్లా అధ్యక్షులు ఇ అచ్చయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ రమేశ్ రావు, రాష్ట్ర అసోసియేట్ ప్రసిడెంట్ పల్లె వినయ్ కుమార్, గొట్టిపర్తి భాస్కర్, స్టేట్ అడ్వైజర్స్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, బండిరాజుల శంకర్, చిర్ర ఉపేందర్ రెడ్డి, ఈ శ్రీనివాస్ రెడ్డి, ఐ రాంరెడ్డి, కృష్ణంరాజు, జయలక్ష్మి, ధనాప్ రెడ్డి, మరియన్న, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ కాలేరు యాదగిరి



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** కేసముద్రం మండల విద్యాధికారి కాలేరు యాదగిరి సోమవారం బేరువాడ ప్రాథమికోన్నత పాఠశాల,ఎంపీపీఎస్ వాక్య తండ, నర్సింహులగూడెం లను ఆకస్మిక తనిఖీ చేశారు.ఉదయం 9 గంటలకు ప్రాథమిక కొన్నత పాఠశాలకు బేరువాడకు ప్రార్ధనకు హాజరైనారు. అన్ని తరగతులను తెలుగు ఇంగ్లీష్ మ్యాథమెటిక్స్ సబ్జెక్టులను పరిశీలించడం జరిగినది. తరువాత ఉపాధ్యాయులచే సమావేశం ఏర్పాటు చేసి వారికి NAS, FA1,FA2,SA1 పరీక్ష పత్రాలను పరిశీలించడం జరిగినది. విద్యార్థుల హాజరు శాతం మెరుగుపరచవలనని తెలియజేసినడు.

## ఘనంగా వంగవీటి రాధ కృష్ణ మూర్తి 50వ వర్ధంతి

**-నివాళులర్పించిన సామినేని ఉదయభాను.**



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో:** ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, బందర్ రోడ్డు నందు వంగవీటి రాధ కృష్ణ కార్యాలయంలో ఆంధ్ర రాబిన్ హూడ్ వంగవీటి రాధ కృష్ణ మూర్తి 50వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్మరణ సభకు ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను హాజరై వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జనసేన యువనాయకులు కమ్మిలి రంగా,న్యాయవాది సామినేని రాము, తదితరులు పాల్గొన్నారు.

## వడ్లు దొంగలించిన గుర్తు తెలియని వ్యక్తులు

**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్ :** మండలంలోని సూరారం గ్రామం చెర్లతండ కు చెందిన లకవత్ యాకూబ్ తే యొక్క వరి పంటను కోసి గ్రామ శివారు లో రోడ్డు పై అరబోసి రాత్రి సమయంలో ఇంటికి వెళ్ళగా అర్ధరాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని దొంగలు వరి ధాన్యం లో నుండి సుమారు మూడు క్వింటల్లా ధాన్యాన్ని దొంగిలించారు అని యాకూబ్ ఫిర్యాదు మేరకు జఫ్ఫర్గడ్ యస్.ఐ బానొతు రాంచరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు అని తెలిపినారు.

## సామినేని ఉదయభాను సమక్షంలో జనసేనలో చేరిన వై యస్ ఆర్ కాంగ్రెస్

**-పార్టీ ధర్మవరప్పాడు తండా గ్రామ నాయకులు**

**-బిఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్యపేట నియోజకవర్గం**

**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.** జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను సమక్షంలో జగ్గయ్యపేట నియోజకవర్గం జగ్గయ్యపేట మండలం ధర్మవరప్పాడు తండా గ్రామనికి చెందిన జగ్గయ్యపేట మండల కార్యదర్శి కొట్టే పాండురంగారావు , భూక్యా పాండు , భూక్యా సురేష్ నాయక్ , ఎస్సి సెల్ నాయకులు కంభాల ఏకాశి మరియు వత్సవాయి మండలం లింగాల గ్రామానికి చెందిన అంబోజి యువరాజ్ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి జనసేన పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించి జగ్గయ్యపేట నియోజకవర్గంలోని గ్రామ స్థాయిలో జనసేన పార్టీని బలోపేతం చేయాలని వారిని కోరారు.బి

## గాంధీ విగ్రహంపై దుండగుల దాడి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం డీ రేపాక గ్రామంలో ఆదివారం రాత్రి మహాత్మా గాంధీ విగ్రహంపై దుండగులు దాడి చేసిన విషయం అందరికీ తీవ్ర విచారం కలిగించింది. గాంధీజీ నిజాయితీ, అహింసా మార్గాలతో దేశానికి చేసిన సేవలను మరువలేము. ఆ మహానుభావుని విగ్రహాన్ని అవమానించడం ఒక దౌర్జన్యమైన చర్యగా భావించబడుతుంది. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా నిరోధించాల్సిన బాధ్యత మన అందరిదీ. ఈ దారుణమైన చర్యలు ఎవరైతే చేస్తున్నారు వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తప్పవు. గాంధీ స్ఫూర్తిని, ఆయన ఆశయాలను కాపాడడం ప్రతి భారతీయుడిగా మన బాధ్యత. ఇటువంటి అకృత్యాలు చేసేవారికి ఎట్టి పరిస్థితుల్లో ఉపశమనం ఉండదు. కఠినమైన శిక్షలు అమలు చేస్తామని తీవ్రంగా హెచ్చరిస్తున్నాము. మహాత్మా గాంధీ విగ్రహంపై దాడి చేయడం అనేది కేవలం విగ్రహం మీద దాడి కాదుబీ ఇది దేశం పట్ల, మన సంస్కృతి పట్ల చేసిన అవమానం. ఇలాంటి అసాంఘిక చర్యలు ఎట్టి పరిస్థితుల్లో సహించబడవు ఇదే మీకు చివరి హెచ్చరిక. కృషియుత్ క్లబ్ దీనిని తీవ్ర హేయమైన చర్యగా భావించి చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటుంది. ఇకపై ఇలాంటి చర్యలు చేయాలనుకున్న ప్రతి ఒక్కరికి కఠినమైన శిక్షలు తప్పవు, వాళ్లకు తగిన శిక్షా తప్పకుండా పడుతుంది.

## ధన్వంతరి జయంతిని విజయవంతం చేయాలి




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ పట్టణ నాయి బ్రాహ్మణ సభ్యులు మరియు నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులు అందరూ నాయి బ్రాహ్మణ(మంగలి)కుల దైవమైన ధన్వంతరి జయంతిని మంగళవారం సుందర్ నగర్ నాయి బ్రాహ్మణ సంఘం ఆఫీసు నందు ధన్వంతరి జయంతి ని ఉదయం 10 గంటలకు ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి ఆలగడప గిరిధర్ హాజరవుతున్న ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రాయించు నరసింహ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి పట్టణ నాయి బ్రాహ్మణ పెద్దలు, గౌరవ అధ్యక్షులు, నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులందరూ అధిక సంఖ్యలో పాల్గొని సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## తెలంగాణా స్టేట్ టెన్నిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా సద్ది వెంకట్ రెడ్డి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన సద్ది వెంకటరెడ్డి తెలంగాణ స్టేట్ టెన్నిస్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇటీవల జరిగిన సికింద్రాబాద్లోని ఆశ్రాణీ హెూటల్లో రాష్ట్ర అధ్యక్షులు కె ఆర్ రామన్ ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సద్ది వెంకట్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ రామన్, ప్రధాన కార్యదర్శి నారాయణదాసు, ఉపాధ్యక్షులు అశోక్ కుమార్, వివిధ జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా,శ్మశాన వాటికకు స్థల సేకరణ చేయాలని కలెక్టర్ ఆదేశం



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** ఈద్గా,శ్మశాన వాటికకు స్థల సేకరణ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సోమవారం ఆదేశాలు ఇచ్చారు.రెండు రోజుల క్రితం జమియత్ అహ్లె హాదీస్ ముస్లిం మత పెద్దలు మంత్రి కొండ సురేఖని కలిసి ఈద్గా,శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని వినతిపత్రం ఇచ్చిన విషయం తెలిసిందే. మత పెద్దల ముందే మంత్రి సురేఖ వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవికి ఈ విషయానికి సంబంధించి పలు సూచనలు చేశారు.ఈ క్రమంలో మత పెద్దలు సోమవారం కలెక్టర్ ను కలవగా వెంటనే రెవెన్యూ అధికారులకు స్థలం సేకరించాలని ఆదేశాలు ఇవ్వడంతో ముస్లిం మత పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. వేగంగా దస్త్రం ముందుకు కదలడంతో వారు ఆనందం వ్యక్తం చేశారు. వరంగల్ 21 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మహమ్మద్ అమీర్ పాషా (చోటు)ఆధ్వర్యంలో సోమవారం జమేతుల్ అహ్లె హాదీస్ వరంగల్ కు చెందిన మత పెద్దలు సయ్యద్ ఫారూఖ్ సిటీ ప్రెసిడెంట్, మొహమ్మద్ అబ్దుల్ రషీద్, అబ్దుల్ అమ్మార్,షాదాన్ రషీద్,మొహమ్మద్ అక్బర్ జామా మస్జీద్ కమిటీ సభ్యులు,మసూద్ ,అబ్దుల్ రెహ్మాన్ మదని జాన్ పాక్ అహ్లె హాదీస్ మస్జీద్ ఏ ఇమామ్ ఓ ఖతీబ్,సాబీర్ నయ్యర్,అబ్దుల్ రషీద్ మస్జీద్ ఏ మోహమ్మదియా అధ్యక్షుడు,రాఫే,యునుస్, సయీద్,సాజిద్,జానీ, జహంగీర్ మొహమ్మద్ అబ్దుల్ శుఖుర్ కలెక్టర్ ను కలిశారు. వెంటనే స్పందించిన మంత్రి సురేఖని, కలెక్టర్ కి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి సహకరించి ముందుండి నడిపిస్తున్న హాజరత్ మశూఖే రబ్బానీ దర్గా పీఠాధిపతి ఉబేద్ బాబా కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జనార్ధన్ మరణం పద్మశాలి సంఘానికి తీరనిలోటు...

**మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన పద్మశాలి సంఘం నేతలు**



**రఘునాథపల్లి,28 (తరంగాలు న్యూస్)**
చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిపిఐ రాష్ట్ర నేత మంగళపల్లి జనార్ధన్ మరణం పద్మశాలి సమాజానికి తీరనిలోటని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని పద్మశాలి సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ఎంపీపీ వేముల బాలరాజు నేత అన్నారు. సోమవారం అనారోగ్యంతో మృతి చెందిన జనగామ పట్టణానికి చెందిన మంగళపల్లి జనార్ధన్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి సమాజ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన జనార్ధన్ సేవలు మరువలేని అన్నారు తెలంగాణ ప్రాంతంలో పద్మశాలీల సాధన కోసం నిరంతరం పోరాడిన ఏకైక వ్యక్తి జనార్ధన్ అని అన్నారు కార్యక్రమంలో జనగామ జిల్లా పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి నేత స్టేషన్ గణపురం నియోజకవర్గ ఇన్చార్జి గజ్జల దామోదర్ నేత చిల్పూర్ మండల కార్యదర్శి బండారి రాజ్ కుమార్ నేత రాష్ట్ర నాయకులు శ్యామల పరమేశ్వర్ నేత తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

**-సిపిఎం మండల కమిటీ**

**-డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలి,డాంబర్ రోడ్డు నుండి బీటిరోడ్డు ఏర్పాటు చేయాలి**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం సోమవారం రోజు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులతో పలు సమస్యలు పరిష్కారం చేయాలని స్థానిక తాహశీల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ మండల కేంద్రంలో రెండు సంవత్సరాల క్రితం 40 కుటుంబాలకు గాను డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వడం జరిగిందని సుమారు 200 మంది నివసిస్తున్నారని వారి సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని డాంబర్ రోడ్డు నుండి బీటీ రోడ్డు ఏర్పాటు చేసికాలనీ ప్రజల ఇబ్బందులను తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. కాలనీ వాసులు అవసరాల రీత్యా జిల్లా కేంద్రానికి వివిధ గ్రామాలకు వెల్లితిరుగు ప్రయాణంలో చీకటి పడటంతో కాలనీ వాసులకు మహిళలకు కాలేజీ విద్యార్థులకు కరెంటు స్తంభాలు లైట్లు లేకపోవడంతో రోడ్డు వెంట పోవడానికి ఇబ్బందికరంగా ఉందన్నారు. విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి అక్కడ ఉన్న సమస్య గుర్తించి క్లియర్ చేయగలరు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన ఫ్రీ కరెంటు 40 కుటుంబాలకుగాను 10 కుటుంబాలకు మాఫీ అవుతుందని మిగతా 30 కుటుంబాలకు ఫ్రీ కరెంటు మాఫీ అవుతలేదని తక్షణమే ప్రభుత్వ అధికారులు దీనిపై స్పందించి విచారణ చేయగలరని సూచించారు. రోడ్డు దగ్గర డబుల్ బెడ్ రూమ్ రిక్వెస్ట్ ప్రయాణికుల బస్టాప్ ఏర్పాటు చేయగలరని అన్నారు. అనంతరం మండల తహసిల్దార్ ఆఫీసు డిప్యూటీ తాసిల్దారు జయలక్ష్మికి పలు సమస్యలపై వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కొల్లూరి నాగరాజు, దూడల శ్రీనివాస్, దుంప సుదర్శన్, ఏం సంతోష్ కుమార్, లావణ్య, హెూలీ వెంకటేష్, బాల నర్సమ్మ, సంధ్య, లక్ష్మి, అనిత, పారిజాత, అంజమ్మ,సంతోష, నరసమ్మ, రాములు, చంద్రమ్మ, అలివేలు, స్వామి, సంతోష్, జయంతి, అలివేలు, అనిత, చంద్రకళ, చంద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మించొద్దని ధర్నా

**-100 కోట్లకు ప్రజల ప్రాణాలను అదాని సిమెంట్ ఫ్యాక్టరీ తాకట్టు పెట్టిన ప్రభుత్వంఅఖిలపక్షం**



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పరిధిలో అదానీ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మించొద్దని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రామన్నపేట సుభాష్ సెంటర్లో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొల్ల మోదీరాందేవ్,ధర్మసమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్, బీజేవైఎం నాయకులు అక్కినపల్లి సైదులు,బీసీ యువజన సంఘం జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం యాదవ్, మాదం లింగస్వామి,డీఎస్పీ మండల అధ్యక్షుడు అశోక్,నకిరేకంటి నరేందర్ బర్ల దిలీప్,మేడి మల్లేష్ పాల్గొన్నారు.నాయకులు మాట్లాడుతూ రామన్నపేటలో సిమెంట్ కు సంబంధించిన ఎలాంటి ముడిసరుకు దొరకదు అయినా ఇక్కడ పరిశ్రమ నిర్మించాల్సినటువంటి అవసరం ఏముంది రామన్నపేటతో పాటు చుట్టూ మండలాలు గ్రామాల ప్రజలతో చెలగాటలాడుతుంది ఈ ప్రభుత్వం,అదాని 100 కోట్లు స్కిల్ డెవలప్మెంట్ కు ఇవ్వగానే సిమెంట్ ఫ్యాక్టరీకి సానుకూలంగా మారింది,ఈ ప్రభుత్వం,మూడు పంటలు పండే ఈ ప్రాంతాన్ని నాశనం చేయాలని ఒక కుట్రలో భాగమే ఈ సిమెంట్ ఫ్యాక్టరీ,ఈ ప్రజలను అనారోగ్యాన్ని గురి చేయాలనే సిమెంట్ ఫ్యాక్టరీని తీసుకొస్తుంది ఆదాని కంపెనీ,కమిషన్ల కక్కుర్తిబడి ప్రజల అస్తిత్వాన్ని తాకట్టు పెట్టింది ఆదాని కంపెనీకి ప్రభుత్వం, కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా అభిప్రాయంలో 100% మంది అదానీ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని వ్యతిరేకించిన ప్రభుత్వానికి బుద్ధి రాలేదు,ప్రజా వ్యవస్థ లేని కాడ పంటలు పండని కాడ ఈ పరిశ్రమలు నిర్మించాలి అలాంటి పర్యావరణ నిబంధనను తుంగలోకి తొక్కి బలవంతంగా రామన్నపేట ప్రజల మీద సిమెంట్ పరిశ్రమను పెట్టాలని చూస్తున్నారు. ప్రభుత్వ నాయకులు పరిశ్రమ వల్ల రెండు లక్షల మంది అనారోగ్యానికి గురయ్యే పరిస్థితి దాపురించింది గనుక వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకొని రామన్నపేటలో ఆదాని అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని రద్దుచేసి ప్రజల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం పని చేయాలన్నారు లేకుంటే ఎమ్మెల్యే ఎంపీ మంత్రుల ఇల్లు ముట్టడించి ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొల్లమోదీరాందేవ్,ధర్మసమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్,బీజేవైఎం నాయకులు అక్కినపల్లి సైదులు,బీసీ యువజన సంఘం జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం యాదవ్,మాదం లింగస్వామి,డీఎస్పీ మండల అధ్యక్షుడు అశోక్,నకిరేకంటి నరేందర్ బర్ల దిలీప్, మేడి మల్లేష్, మహేష్,మంజుల, రమాదేవి ఉదయ్ శ్రీ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# ధ్రువపత్రాలు నిబంధనలకు అనుగుణంగానే జారీ చేయబడతాయి

**నల్లబెల్లి తహసిల్దార్ ముప్పు కృష్ణ...**



**తరంగాలు /నల్లబెల్లి:**
నల్లబెల్లి మండల రైతులకు సంబంధించిన వ్యవసాయ భూముల క్రయ విక్రయాలు సరియైన పత్రాలు ఉండి స్లాట్ బుక్ చేసుకున్న వారికి మాత్రమే తహశీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని నల్లబెల్లి తహసిల్దార్ ముప్పు కృష్ణ సూచించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ విక్రయించే రైతు భూమి పత్రాలలో ఏ ఒక్క ఆధారం సరిగా లేకున్నా వారు విక్రయించే భూమి రిజిస్ట్రేషన్ చేయబడదు అని అన్నారు.రిజిస్ట్రేషన్లు సైతం ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే చేయడం జరుగుతుంది. మండల ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా నేరుగా తహశీల్దార్ కార్యాలయంలో పనులు చేసుకోవచ్చు అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు మరియు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు నిబంధనలకు అనుగుణంగానే జారీ చేయబడతాయి కావున మండల ప్రజలు రెవెన్యూ సిబ్బందికి సహకరించి ప్రభుత్వ నిబంధనలకు లోబడి తమ పనులు చేయించుకోవాలని నల్లబెల్లి తహసిల్దార్ ముప్పు కృష్ణ మండల ప్రజలను కోరారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసి ఆర్థికంగానష్టపోయిన ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారులు సంగిశెట్టి క్రిస్టఫర్ సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.జార?ండ్ రాష్ట్రంలో అమలు చేసినట్లుగానే మన రాష్ట్రంలో కూడా ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఉద్యమకారుల లక్ష్యం సంక్షేమ బోర్డే అని వారన్నారు. ఉద్యమకారులు ఎన్ని సంఘాలు ఉన్నా అందరి లక్ష్యం ఉద్యమకారుల సంక్షేమం ఆత్మగౌరం కోసమే అని వారు అన్నారు.ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసి ఉద్యమకారుల బంధువుగా మారాలని వారన్నారు ఇప్పటికే అనేకమంది ఉద్యమకారులు నష్టపోయి రోడ్డున పడ్డారని అనేకమంది చనిపోయారని మరికొంతమంది నష్టపోక ముందే వెంటనే ఉద్యమకాలకు ఇచ్చిన 25 వేల రూపాయల పెన్షన్ 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఆదుకోవాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు జేరుపోతుల కరుణాకర్,ఈతప మల్లేశం,ఎదురుగట్ల రాములు,గంగదారి సత్తయ్య,పబ్బు లక్ష్మయ్య,మంటి లింగయ్య,మంటి శంకర్,జోగు యాదయ్య,బోయ మహేష్,రుద్రవరం గణేష్,తదితరులు పాల్గొన్నారు

# అనుమతులు గోరంత తవ్వేది కొండంత??

**-ప్రభుత్వం భూమిలోఅక్రమంగా గ్రానైట్ తవ్వకాలు??**



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండలంలోని కాట్రపల్లి గ్రామ శివారులో ఉన్న శ్రీ సాయి బాలాజీ గ్రానైట్ యాజమాన్యం ప్రభుత్వం భూమి లో అక్రమంగా రెవిన్యూ నియమ నిబంధనలు అతిక్రమించి ప్రభుత్వ భూమిని కబ్జా చేసి అక్రమంగా గ్రానైట్ తవ్వకాలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రానైట్ రాయి పగలకొట్టడానికి వాడే విషపూరితమైన కెమికల్ రసాయన పదార్థాలతో కలిసిన నీటిని అర్పణపల్లి గ్రామ వట్టి వాగులోకి మోటార్ల ద్వారా నీటిని తరలిస్తున్నారు. వ్యవసాయ పంట పొలాల భూములను రైతుల దగ్గర కొనుగోలు చేసి నాన్ అగ్రికల్చర్ కి మార్చుకోకుండా యాదేచ్చకంగా గ్రానైట్ తవ్వకాలు చేస్తున్నారు. అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్నారు క్వారీలో పని చేసే కార్మికులకు లేబర్ సేఫ్టీ లేకుండా బిక్కు బిక్కమంటూ కార్మికులు ప్రాణలు అరిచేతిలో పెట్టుకొని పనులు చేస్తున్నారు ... సర్టిఫికెట్ కలిగిన బ్లాస్టర్ లేకుండా బాంబ్ బ్లాస్టింగ్ చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. మైన్స్ సేఫ్టీ నియమ నిబంధనల ప్రకారం మేనేజర్, ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ మేనేజర్స్, సర్టిఫికెట్ కలిగిన బ్లాస్టర్, ఫోర్ మెన్ సూపర్ వైజర్స్ సర్టిఫికెట్ కలిగిన వారితో, వారి పర్యవేక్షణలో గ్రానైట్ తవ్వకాలు జరగాలి కానీ మైన్స్ సేఫ్టీ నియమ నిబంధనలు అతిక్రమంచి కార్మికులతో అనుభవం లేని వారితో గ్రానైట్ తవ్వకాలు జరుపుతున్నారు... గతం లో ఈ గ్రానైట్ క్వారీలో అనుభవం లేని వారితో బ్లాస్టింగ్ చేయడం వలన ప్రమాదాలు జరిగినట్టు సందర్భాలు ఉన్నాయి అని స్థానికులు ఆరోపిస్తున్నారు, పర్యావరణం అనుమతులు లేకుండా పొల్యూషన్ చేస్తూ గ్రానైట్ తవ్వకాలు చేస్తున్నారు అని స్థానికులు ఆరోపణలు చేస్తున్నారు. గతంలో ఈ గ్రానైట్ క్వారీ పై డైరెక్టర్ జనరల్ మైన్స్ సేఫ్టీ అధికారులకు గ్రామానికి చెందిన యూవకులు పిర్యాదు చేయగా గ్రానైట్ క్వారిని మైన్స్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేయగా మైన్స్ సేఫ్టీ నియమ నిబంధనలను గ్రానైట్ తవ్వకాలు చేస్తున్నారని మహబూబాబాద్ జిల్లా మైనింగ్ అధికారులకు నోటీసులు జారీ చేసి గ్రానైట్ సిజ్ చేయాలనీ అధికారులు తెలిపారు అని స్థానికులు చెబుతున్నారు.ఇప్పటికైనా రెవెన్యూ,మైనింగ్, ఇరిగేషన్ సంబంధిత శాఖ అధికారులు స్పందించి నియమ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న గ్రానైట్ క్వారీ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

తరంగాలు
Tharangalu Daily News Paper

# జస్టిస్ అంబటి లక్ష్మణరావు సేవలు అజరామం.

**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**

జస్టిస్ అంబటి లక్ష్మణరావు అహ్మదాబాద్ హైకోర్టు చీఫ్ జస్టిస్ గా పదవి విరమణ అనంతరం అవినీతి నిర్మూలన, ఎన్నికలలో సంస్కరణల కోసం వారు చేసిన కృషి మరువలేనిదని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం వారి సంస్మరణ సభ వీక్షణ పద్ధతిలో ఎన్నికల నిఘా వేదిక జాతీయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ రావు చెలికాని గారు మాట్లాడుతూ జస్టిస్ లక్ష్మణరావు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులుగా అనేక సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారనీ, మంచి పరిపాలన రావాలనె ఆకాంక్షతో ఎన్నికల నిఘా వేదిక ను ఏర్పాటుచేసి పారదర్శకత తో కూడిన ఎన్నికల కొరకు కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ లక్ష్మణరావు గారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి ఎన్నికల నిఘా వేదిక తరపున సంతాపం తెలియజేస్తూ, వారి ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల నిఘా వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్ సామాజిక వేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ వారితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేశారు. విజయవాడలో స్వాతంత్ర సమరయోధుల భవనంలో వారి అధ్యక్షతన ఎన్నికల నిఘా వేదిక ఆంధ్రప్రదేశ్ శాఖను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నిఘా వేదిక బాపట్ల జిల్లా బాధ్యులు పీసీ సాయిబాబా మాట్లాడుతూ జస్టిస్ లక్ష్మణరావు సమాజంలో మార్పును తన పుట్టిన ఊరు అయిన వెల్లలూరు నుండే ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు వక్తలు డాక్టర్ పి సి



సాయి బాబా, కె. కరుణాకర్, వి వి రావు, ఎం నాగేశ్వరరావు, అబ్దుల్ నబి రసూల్, దాసరి ఇమ్మానియేల్, సురేష్ సహాయం, భానుజా, సయ్యద్ జిలాని తదితరులు వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.అనంతరం ఎన్నికల నిఘా వేదిక భవిష్యత్తులో కూడా వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని సంకల్పించారు. కాగ ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వివిధ జిల్లాల ఎన్నికల నిఘా వేదిక బాధ్యులు పాల్గొన్నారు.

## చెన్నూర్ నియోజక వర్గ స్థాయి బీజేపీ సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశం



**తరంగాలు ప్రతినిధి/చెన్నూర్**

చెన్నూర్ పట్టణ బీజేపీ పార్టీ కార్యాలయంలో చెన్నూర్ నియోజకవర్గ స్థాయి సభ్యత్వ నమోదు సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల జిల్లా సభ్యత్వ నమోదు ప్రబారి పెద్దోళ్ల గంగారెడ్డి మరియు జిల్లా సభ్యత్వ నమోదు కో కన్వీనర్ అక్కల రమేష్, చెన్నూర్ పట్టణ ఇన్చార్జి పానుగంటి మధు పాల్గొన్నారు.ఇప్పటి వరకి చెన్నూర్ నియోజక వర్గం లో అనుకున్న దానికంటే ఎక్కువ సభ్యత్వ నమోదు జరిగిందని మరియు ఇలాగే బీజేపీ నాయకులు కార్యకర్తలు బీజేపీ పార్టీ నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంచిర్యాల జిల్లా బీజేపీ సభ్యత్వ నమోదు ప్రభారి పెద్దోళ్ల గంగారెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గ ప్రవాసి మాజీ ఎమ్మెల్యే అమరాజుల శ్రీదేవి, పెద్దపెల్లి పార్లమెంటు కన్వీనర్ నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, జిల్ల సభ్యత్వ నమోదు ప్రముఖ్ కృష్ణమూర్తి, సహ ప్రముఖ్ అక్కల రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు రాపర్తి వెంకటేశ్వర్, పట్టణ అధ్యక్షులు జాడి తిరుపతి, భీమారం మండల అధ్యక్షుడు శంకర్, జైపూర్ మండల అధ్యక్షులు దూట రాజకుమార్, చెన్నూరు టౌన్ ఇన్చార్జ్ పానుగంటి మధు, జైపూర్ మండల ఇన్చార్జి కొండపాక చారి,చెన్నూర్ పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి వెంకట నర్సయ్య, శ్రీపాల్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివ క్రిష్ణ,బీసీ మోర్చా అధ్యక్షుడు శ్రీనివాస్,వంశి,తుమ్మ చిరంజీవి మరియు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యుమోనియాతో బాధపడుతున్న హనుమకొండ వాసి కి ఇక్మో అరుదైన చికిత్స విజయవంతం

**-యశోద వైద్యుల వినూత్న విజయం.**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

తీవ్రమైన శ్వాసకోశ సమస్యతో బాధపడుతున్న ఇన్ఫ్లుఎంజా, న్యుమోనియా పేషెంటుకు యశోద హాస్పిటల్ లో విజయవంతంగా ఇక్మో వంటి అరుదైన చికిత్స అందించినట్లు యశోద హాస్పిటల్ సీనియర్ డాక్టర్ కె.సి. మిశ్రా తెలిపారు. హనుమకొండ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కె.సి. మిశ్రా మాట్లాడుతూ వరంగల్ నుండి ఇన్ఫ్లుఎంజా, న్యుమోనియా తో సంబంధం ఉన్న అక్యూట్ రెస్పిరేటరీడిస్ట్రెస్ సిండ్రోమ్ అనే తీవ్రమైన శ్వాసకోశ వ్యాధితో బాధపడుతున్న 54 సంవత్సరాల శ్రీవాణివాముసాని అనే పేషెంటు కొద్దిపాటి జ్వరం,అడపాదడపా దగ్గు,శ్వాస ఆడకపోవడం వంటి లక్షణాల తో చేరారు. ఆమె పరిస్థితి తీవ్ర మవ్వడంతో తక్షణ శ్వాసకోశ సమస్యకు ప్రత్యేక చికిత్స అవసరం అయింది అని తెలిపారు.ఆమె యశోద హాస్పిటల్స్ కు వచ్చిన తర్వాత శ్రీవాణి తక్షణమే తన యొక్క సమస్యను నిర్ధారించిక్రిటికల్ కేర్ లో చేర్చుకున్నాం అన్నారు. అధునాతన సీటి ఇమేజింగ్ ద్వైపాక్షిక ఊపిరితిత్తుల అస్పష్టతను వెల్లడించింది ఆర్టిఫిషియల్ బ్లడ్ గ్యాస్ విశ్లేషణ టైప్-Iశ్వాసకోశ వైఫల్యాన్ని సూచించింది. ఆమెకు ఏఆర్డిఎస్యొక్క తీవత్ర కారణంగా ఊపిరితిత్తులకు తగినంత ఆక్సిజన్, సపోర్ట్ అవసరమయే మెకానికల్ వెంటిలేషన్ పాటు వెనోవెశన్ ఎక్స్ట్రాకార్పోరియల్ మొబైరెన్స్ ఆక్సిజనేషన్ పై ఉంచామన్నారు.ఇక్మోను తీవ్రమైన ఊపిరితిత్తుల బలహీనతతో అధునాతన శ్వాసకోశ మద్దతు అవసరమయ్యే పేషెంట్ యొక్క ప్రాణాలను కాపాడ వచ్చని నిరూపితమైంది అన్నారు. అధునాతన వైద్య పరికరాలతో ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తిన ప్రపంచ స్థాయి వైద్యం అందించేందుకు యశోద హాస్పిటల్స్ ఎప్పుడు సిద్ధంగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆదిత్య హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ లోహిత, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎలాంటి లోటుపాట్లు జరిగిన ఫుడ్ సేఫ్టీ యాక్ట్ ప్రకారంగా కఠిన చర్యలు ఎంజీఎం సూపర్ ఇండెంట్ డాక్టర్ మురళి



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

సోమవారం ఎంజీఎం ప్రధాన ఆసుపత్రిలోని డైట్ క్యాంటీన్ ఎంజీఎం సూపర్డెంట్ డాక్టర్ మురళి తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా కొన్ని ఆహార పదార్థాల, నిలువ ముడి పదార్థాల నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం రాష్ట్ర ఆహార ప్రయోగశాల హైదరాబాదుకు పంపించారు. అనంతరము కాకతీయ మెడికల్ కళాశాల బాయ్స్,గర్ల్స్,యూజి, పీజీ స్టూడెంట్స్ మెసేజ్ మెస్ లను తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో వంట గదులలో నిల్వ ఉంచిన ఆహార ముడి పదార్థాలు స్టోర్ రూమ్ లో అపరిశుభ్రంగా ఉండటం, అంతేకాకుండా త్రాగునీరు రిఫ్రిజిరేటర్ అపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించారు. వీటన్నిటిని గమనించిన సూపర్ ఇండెంట్ సంబంధిత నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. పరిశుభ్రమైన వాతావరణంలో వంటకాలను నిర్వహించాలని సంబంధిత నిర్వాహకులకు సూచించారు. ఈ విషయంలో ఇకముందు ఎలాంటి లోటుపాట్లు జరిగిన ఎఫ్ ఎస్ ఎస్ ఫుడ్ సేఫ్టీ యాక్ట్ ప్రకారంగా కఠిన చర్యలు తీసుకుంటామని నిర్వాహకులను హెచ్చరించారు.

## నెల 30వ తారీఖున ధర్నా చౌక్ వద్ద నిరసన దీక్ష

**-జీవో 29, ఈ డబ్ల్యూ ఎస్ రద్దుకై డిమాండ్**

**-బీసీ సంఘాల నాయకులు**



**తరంగాలు/హన్మకొండ ప్రతినిధి**

తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం,ఆలిండియా ఓబీసీ జాక్ ఆధ్వర్యంలో జీవో 29, ఈడబ్ల్యూఎస్ రద్దు,సమగ్ర కుల గణన పైన స్పష్టమైన వైఖరి పై జరిగిన సమావేశంలో బీసీ నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు భారీ ఎత్తున పాల్గొని ఒకరోజు నిరసన దీక్షకు ప్రణాళిక రూపొందించారు.ఈనెల 30వ తారీఖున ధర్నా చౌక్ వద్ద జీవో 29, ఈ డబ్ల్యూ ఎస్ రద్దుకై డిమాండ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమిషన్ సమగ్ర కూలగణన పైన స్పష్టమైన విధివిధానాలను ప్రకటించాలి రాజ్యాంగపరమైన సమస్యలు గానీ కోర్టు నుండి ఎలాంటి అభ్యంతరాలు లేకుండా ఉండే విధమైన ప్రణాళిక ప్రకటించి నిబద్ధత తోటి సమగ్ర కుల గణన చేపట్టాలని నిరసన దీక్ష ఏర్పాటు చేయడమైనది దీక్షకు మద్దతుగా బీసీ సమాజమంతా కదలి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి తాడిశెట్టి క్రాంతి కుమార్ అధ్యక్షతన ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా ఓబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్,తెలంగాణ గౌడ సంఘ రాష్ట్ర అధ్యక్షులు బొనగని యాదగిరి గౌడ్,జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బుట్టి శ్యామ్ యాదవ్,యాదవ మహాసభ జిల్లా నాయకులు జల్లల కృష్ణమూర్తి, తెలంగాణ జిల్లాల పూలే యువజన నాయకులు గొల్లపల్లి వీరస్వామి, నలబాల రవికుమార్,నారాయణగిరి రాజు,తాటికొండ సద్గుణ,సరోజా నేత,బుర్ర శ్యామ్ గౌడ్,కొండి కృష్ణ గౌడ్,అనిశెట్టి సాయి తేజ,మామిడి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సేవలు వినియోగించుకోవాలి



**(తరంగాలు)రఘునాథపల్లి:**

ప్రజల సౌకర్యార్థం కల్పిస్తున్న ఆర్టీసీ సేవలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని మాజీ సర్పంచ్ కొంకీస్ పద్మ ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కిలా షాపూర్ మంగల్ బండ తండా పొట్టి గుబ్బడి తండా బండ తండ వరకు జనగామ డిపో మేనేజర్ స్వాతి ఆదేశాల మేరకు మంగలి బండ తండ ఆర్టీసీ బస్సును పునః ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు ప్రైవేటు వాహనంలో ప్రయాణం చేయవద్దని ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేయాలని సూచించారు. అనంతరం గ్రామంలోని వికలాంగులకు ఉచితంగా బస్ పాస్లను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్ మీన్య నాయక్ ప్రవీణ్ కుమార్ ఆలేటి సురేందర్ రెడ్డి రాజు కనకయ్య ఆర్టీసీ ప్రతినిధి, కుర్ర సురేందర్ తదితరులు పాల్గొన్నారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**రఘునాథ్ పల్లి, 28 (తరంగాలు న్యూస్)**

రైతులు తాము పండించిన వరి ధాన్యానికి ప్రభుత్వం అందించే సరైన మద్దతు ధర పొందాలని ఐకేపి ఏపీఎం సారయ్య అన్నారు. సోమవారం మండలంలోని వెల్ది గ్రామంతో పాటు పలు గ్రామాలలో ఐకెపి, పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ రైతులు వడ్ల లోని తేమశాతం 17% కన్నా ఎక్కువ రాకుండా నాణ్యత ప్రమాణాలు పాటించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే వడ్ల అమ్ముకోవాలని, అలాగే ఈ వానాకాలం సీజన్ నుండి రైతులు పండించే సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ప్రతి క్వింటాకు అందిస్తుందని, వడ్లు విక్రయించిన మూడు రోజుల్లోనే రైతు తమ బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు ఆరేళ్ల సంధ్య కార్యదర్శి గాదపాక సుమలత గుర్రాల రజిత ఆళ్ల రజిత సీనియర్ నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

తల్లాడ మేజర్ పంచాయతీ గ్రామం లో జీన్నింగ్ ఇండస్ట్రీస్ సీసీఐ వారి పత్తి కొనుగోలు కేంద్రం ను సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పత్తి క్వింటాకు 7521 రూపాయలు అందిస్తున్నారని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు ఆధ్వర్యంలో రైతులు కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం లో కల్లూరు ఏఎంసి చైర్మన్, తల్లాడ మండలం,తల్లాడ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దొంగిలించ బడిన బైకులు స్వాధీనం చేసుకున్న పోలీసులు.

**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**

అత్యధికంగా 17 రాయల్ ఎన్ఫీల్డ్ ద్విచక్ర వాహనాలు ఇటీవల కాలంలో జిల్లాలో పలు ద్విచక్ర వాహనాలు దొంగిలించబడ్డాయి అని పోలీస్ స్టేషన్లో బాధితులు ఫిర్యాదులు చేశారు.కృష్ణాజిల్లా ఎస్పీఆర్ గంగాధర్ రావు చోరీకి కాబడిన ద్విచక్ర వాహనాల ఫిర్యాదుల పై ప్రత్యేక బృందాలను నియమించి, దొంగలపై నిఘా పెట్టిన వలవేసి పట్టుకున్నారు. దొంగల వద్ద నుండి 40 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న ద్విచక్ర వాహనాలలో రాయల్ ఎన్ఫీల్డ్ ద్విచక్ర వాహనాలు 17, సుజుకి యాక్సెస్ 5, హీరో హోండా18.కృష్ణాజిల్లా పోలీసులు దొంగల నుండి ద్విచక్ర వాహనాలను బాధితులకు అప్పగించినందుకు ప్రజలు జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ధన్యవాదాలు తెలిపారు.పోలీసులు ద్విచక్ర వాహన దొంగలను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు.

## చికిత్సకు అశోక్ శరీరం సహకరించలేదు

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

వరంగల్ కరీమాబాదుకు చెందిన ఆశోక్ అనే పేషెంట్ శ్వాస తక్కువగా అవడం తక్కువ బిపి తో ఒక సంవత్సరం పాటు బెడ్ రిడెన్ వంటి లక్షణాలతో 27 రోజుల క్రితం అడ్మిట్ కావడం జరిగింది అతని పరిస్థితి విషమించి వెంటిలేటర్ వరకు వెళ్లి తిరిగి కోలుకున్నారు తర్వాత మరల అతని



శరీరం సహకరించకపోవడంతో మళ్లీ బిపి తక్కువ కావడం శ్వాస కోసం సమస్యలు పునరావృతం కావడంతో సోమవారం రోజున మరణించడం జరిగింది. మానవతా దృక్పథంతో హాస్పిటల్ బిల్లులు చెల్లించకపోయినా 27 రోజులుగా చికిత్స అందించడం జరిగింది. కానీ వారి బంధువులు కరీమాబాద్ కు చెందిన కొందరు వ్యక్తులతో కలిసి హాస్పిటల్ సిబ్బందిని దుర్భాషలాడుతూ పక్క పేషంట్లకి ఇబ్బంది కలిగించే విధంగా సెక్యూరిటీపై దౌర్జన్యం చేస్తూ శవాన్ని ఐసియూ నుండి తీసుకెళ్తూ హాస్పిటల్ ఎదుట మృతదేహాన్ని ఉంచి హాస్పిటల్కు కట్టాల్సిన బిల్లులను చెల్లించకపోగా హాస్పిటల్ పై బురద జల్లుతూ విష ప్రచారం చేశారు.దీనిని ఖండిస్తూ హాస్పిటల్ పై చేసిన దౌర్జన్యాన్ని వివరిస్తూ హనుమకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. స్పందించిన సి.ఐ తక్షణమే విచారణ చేస్తానని తెలిపారు.

## నర్సంపేట వ్యవసాయ మార్కెట్లో పత్తా లేకుండా పోయిన కాటన్ ఇండస్ట్రీస్

**-ప్రభుత్వం మార్కెటింగ్ అధికారులను రంగంలోకి దించి సిసిఐ ద్వారా కొనుగోలు చేపట్టాలి.**

**-రైతు కూస సుదర్శన్.**





**తరంగాలు/ నర్సంపేట ఆర్సి :**

వరంగల్ జిల్లా నర్సంపేట వ్యవసాయ మార్కెట్లో పత్తి నాణ్యత పేరుతో మధ్య దళారులు కుమ్మక్కై పత్తి రైతులను నట్టేట ముంచుతున్నా...మార్కెట్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని రైతు కూస సుదర్శన్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతు కూస సుదర్శన్ మాట్లాడుతూ నర్సంపేట వ్యవసాయ పత్తి మార్కెట్లో సోమవారం దూర ప్రాంతాల నుండి పలువురు రైతులు పత్తి తీసుకురాగా మధ్యాహ్నం రెండు గంటలకు కొండాపూర్ గ్రామానికి చెందిన రాధాకృష్ణ అనే రైతు కు భవాని కాటన్ ఇండస్ట్రీస్ వారు 6700 రూపాయల చొప్పున వేలంపాట ద్వారా తక్కువ ఖరీదు చేశారు. వరంగల్ మార్కెట్లో సోమవారం 7000 రూపాయలు మద్దతు ధర ఉండగా నర్సంపేట మార్కెట్లో 300 రూపాయలు తగ్గించి మిగతా రైతుల పత్తి నాణ్యత తేమశాతం పేరుతో ఖరీదుదారులు వెయ్యి రూపాయలు ధర తగ్గించి 6000 రూపాయల లోపు ధరపెట్టి పలువురు రైతులను నిలువు దోపిడి చేస్తున్నారని ఆరోపించారు.అధిక వర్షాల వల్ల పూత పిందె రాలిపోయి దీనికి తోడు కల్తీ విత్తనాలు, ఎరువులు,కల్తీ పురుగు మందులతో దిగుబడి రాక పెట్టిన పెట్టుబడి కూలీల ఖర్చులు పెరిగిపోయి గిట్టుబాటు కావడం లేదన్నారు. రైతుల కష్టాలు బాధలు విని ప్రభుత్వం నష్టపోయిన రైతులకు ఎకరానికి పదివేల రూపాయల చొప్పున నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని రైతు అన్నారు.మార్కెటింగ్ అధికారులు స్పందించి సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు చేపట్టాలని, మరియు క్వింటాకి 12 వేల రూపాయలు మద్దతు ధర తో చెల్లించి ఆదుకోవాలని పలువురు రైతులు కోరారు.

## చిట్టి నాయుడి చిల్లర డ్రామాలు అట్టర్ ప్లాప్






**-ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్**

**-కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు ఆశపడి ప్రజలు మోసపోయారు**

**-ఆర్ గ్యారంటీలు అమలు చేయలేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రామాలు**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

ప్రజా వ్యతిరేకతతో సతమతం అవుతూ కేటీఆర్ ను రాజకీయంగా ఎదుర్కోలేక రేవంత్ రెడ్డి రకరకాలు కుట్రలు,నిజాలు బయటికి రావడంతో చిట్టి నాయకుడు చిల్లర డ్రామా అట్టర్ ప్లాప్ అయింది.కుటుంబ వేడుకను రేవ్ పార్టీగా చిత్రీకరించిన ముఖ్యమంత్రి తెలంగాణకు సీఎం గా ఉండడం మన దురదృష్టం..రాజ్ పాకాల విజయ్ మద్దూరి అనే స్నేహితులు ఇద్దరు అమెరికా నుండి వచ్చిన వాళ్ళు పండుగలకు కుటుంబ సమేతంగా దావత్ చేసుకోవడం మన తెలంగాణ సాంప్రదాయం.కుటుంబ వేడుక జరుగుతుంటే అల్లరి చేయమని ముఖ్యమంత్రే డైరెక్షన్ చేయడం దారుణం..కొత్త ఇల్లు ప్రారంభోత్సవం వేడుక పై దుష్ప్రచారం చేశారు.మీడియా అధినేతలు ఇళ్లల్లో పండుగ చేసుకోరా..దమ్ముంటే కేటీఆర్ విసురుతున్న సవాళ్లు స్వీకరించండి.. మీ స్కాములు,స్కీమ్ లు అవినీతి కాకుంటే నిరూపించండి.డ్రగ్స్ దందా చేస్తున్నారని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడటం విడ్డురంగా ఉంది.బి.ఆర్.ఎస్ పార్టీని ఎదురుకోలేక కాంగ్రెస్ & బీజేపీ కలిసి రాజకీయం చేస్తున్నారు.ఫామ్ హౌస్ లో రేవ్ పార్టీ డ్రగ్స్ అన్నారు తర్వాత ఎక్సేజ్ వాళ్ళు వెళ్లి ఏమి దొరకలేదని తెలిపారు.450 ఎమ్ ఎల్ ఫారెన్ లిక్కర్ ఎక్కువ ఉందని తెలిపారు.చిట్టి నాయుడి చిల్లర డ్రామా మరోసారి అట్టర్ ప్లాప్ అయ్యింది. చిల్లర మాటలే కాదు చిల్లర వేషాలకు చిరునామా అయిన చిట్టినాయుడు మరోసారి అభాసుపాలయ్యారు.ఖమ్మం జిల్లా బి.ఆర్.యస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ నందు ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ అధ్యక్షన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని రాజకీయంగా ఎదుర్కోలేక డ్రగ్స్ పేరిట కేటీఆర్ పై వారి కుటుంబ సభ్యులపై జరుగుతున్న రాజకీయ దాడిని తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా తాత మధు మాట్లాడుతూ: రాజకీయ ప్రత్యర్ధిని దొడ్డిదారిలో దెబ్బకొట్టాలనే దుష్ట బుద్ధి బెడిసికొట్టింది.. రాజకీయ ఎత్తుజిత్తులతో ప్రత్యర్థులపై అప్పర్ హ్యాండ్ సాధించాలని చూడడం రాజకీయాల్లో సర్వసాధారణం.. కానీ దానికి భిన్నంగా ప్రత్యర్థి కుటుంబ సభ్యులను అప్రతిష్ఠ పాలు చేయాలని కుట్ర పన్నడం చిట్టినాయుడి పరాకాష్టకు చేరిన రాజకీయ దివాలకోరు తనానికి నిదర్శనం వారు మండిపడ్డారు.ప్రజా సమస్యలపై పోరాడుతూ తనను ఇరకాటంలో పెడుతున్న కేటీఆర్ ను రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయంగా ఎదురుకోవడానికి హుందాగా వ్యవహరించడానికి అనేక అవకాశాలు ఉన్నాయి.దానిలో భాగంగా చిట్టినాయుడు దినచర్యనే కెసిఆర్ సర్కార్ తప్పులను లెక్కకట్టడానికి పాత ఫైళ్లను జల్లెడ పడుతూనే ఉన్నాడు.. దాంట్లో ఏమీ దొరుకుతలేదేమో చిట్టినాయుడు కు.. అందుకేనా రేవ్ పార్టీ డ్రామా?పోనీ రేవ్ పార్టీ జరుగబోతుందని.. దానితో డ్రగ్స్ మజాతో తనకు, తన సర్కారుకు కొరకరాని కొయ్యగా ఉన్న ప్రత్యర్థిని ఫినిష్ చేయాలని వందలాది మంది పోలీసులను పురమాయించాడు. అంత వరకు బాగానే ఉంది.. తన కోరిక తీరని పరిస్థితులు తేటతెల్లం అయ్యింది.ఎందుకంటే చిట్టినాయుడు వల పన్నిన పన్నాగంలో ఆసుపాసులకైనా వెళ్ళలేదు కేటీఆర్,దీంతో చిట్టినాయుడు మైండ్ ఆఫ్ అయిపోయింది.దీపావళి కి ముందు సుతిలి బాంబు ను పేలుద్దామనుకుని.. కుక్క ప టాకు పేల్చే ఛాన్స్ దొరకని పరిస్థితిలో మైండ్ బ్లాక్ అయ్యినట్లు ఉంది.ప్రతికారమే పరమావధిగా తలచే రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ మంత్రులు కేటీఆర్ ను ఏమీ చేయలేక బామ్మర్ది, బంధువుల పై ప్రతాపం చూపారు.. 70 ఏళ్ల వయసున్న పెద్దవిడతో పాటు మహిళలు, పిల్లలు, బంధువులు చేసుకున్న దావత్ ను భూతద్దంలో చూపే ప్రయత్నం చేయడం వక్ర బుద్ధికి నిదర్శనం.. డ్రగ్స్ కానీ ఏ ఇతర అసహజ పోకడలు ఆనవాళ్లు దొరకనప్పుడు మాములు అంశంగా వదిలేస్తే.. ఇంతగా రేవంత్ రెడ్డి అయ్యేవాడు కాదు,డ్రగ్స్ లేదూ,రేవ్ పార్టీ కాదనీ.. కేవలం ఫ్యామిలీ దావత్ అని నిర్ధారణ జరిగినంక కూడా రేవంత్ రెడ్డి డైరెక్షన్ తో వారి టీమ్ చిల్లర మల్లర పనులకు దిగారు.తన సొంత సోషల్ మీడియాతోపాటు దిమాక్ పిచ్చిపోయిన పచ్చ మీడియాను ఎగదోసి.. ఆ దావత్ నుంచి కేటీఆర్ పారిపోయాడని బట్ట కాల్చి మీదేసే దుస్సహాసానికి ఒడిగట్టి పరువు తీసుకుంది రేవంత్ రెడ్డి టీమ్..ఆ దావత్ లో అసలు డ్రగ్స్ లేవని అధికారులు స్పాట్ లోనే ప్రకటించడం చెంప పెట్టుగా మారింది.దసరా,దీపావళి వంటి పెద్ద పండుగలప్పుడు దావత్ లు సర్వ సాధారణం..ఇంకా చెప్పాలంటే కొత్త ఇంట్లకు పోయినప్పుడు కూడా ధూమ్ ధామ్ దావత్ లు జరుపుకోవడం సర్వ సాధారణం.. అలాంటి దావత్ ను దారి తప్పిన కల్చర్ తో జరుపుకొన్నారని తప్పుడు సమాచారం మీడియాకు అందించారు.. అప్పుడూ.. ఇప్పుడూ.. ఎప్పుడూ హైదరాబాద్ మీద..ఇంకా చెప్పాలంటే తెలంగాణను సంస్కృతి తెలియక వ్యవహరించడం సిగ్గుచేటు.. కొన్ని మీడియా సంస్థలు రోజంతా విషం కక్కారు.వెర్రి తలల వికృత చేష్టలకు పరాకాష్టగా బ్రేకింగ్ ల మీద బ్రేకింగ్ లు పెడుతూ బిఆర్ఎస్ పార్టీని అవహేళన చేస్తూ నిలబెట్టేందుకు విఫల ప్రయత్నం చేశారు. పడగ అనే రీతిలో మసిపూసే తంతుతో రోజంతా రేవంత్ రెడ్డి ఆదేశాలతో గోబెల్స్ ప్రచారానికి దిగింది.రాష్ట్రంలో కాంగ్రెస్,బిజెపి పార్టీలు రెండు జతకట్టాయి అనేదానికి నిన్న ఆ రెండు పార్టీల నాయకులు వివరించిన తీరే నిదర్శనం,కేంద్ర సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ తన పదవికి వన్నె తెచ్చే విధంగా వ్యవహరించాలి కానీ కేటీఆర్ పై తప్పుడు ప్రచారాలు నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి అవకాశం కల్పించాలని ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ వచ్చారు.కాంగ్రెస్ బిజెపి సోషల్ మీడియా వేదికగా డ్రగ్స్ దొరికినట్లు పెద్ద ఎత్తున దుష్ప్రచారం చేసి సునక ఆనందం పొందారు.సీఎం కార్యాలయం నుండి నేరుగా రేవంత్ రెడ్డి డైరెక్షన్ నిర్వహిస్తుండడంతో కొందరు పోలీసు ఉన్నతాధికారులు అతిత్సాహం ప్రదర్శించారు. మాజీ మంత్రులను, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను,పార్టీ నాయకులను కేటీఆర్ నివాసానికి వెళ్లనివ్వకుండా అడ్డుకొని అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు.అధికార పార్టీ అడుగులకు మడుగులు అంటుతున్న అధికారులు ఇకనైనా మారాలి.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం శాశ్వతంగా ఉండదు అనేది గుర్తుంచుకోవాలి... బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత చర్యలు తీసుకోవడం తప్పకుండా జరుగుతుంది అనే విషయాన్ని మర్చిపోవద్దు అని హెచ్చరించారు.ఈ మీడియా సమావేశంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, సీనియర్ పార్టీ నాయకుడు ఆర్.జె.సి కృష్ణ, బి.రెడ్డి నాగచందర్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, లీగల్ సెల్ బిచ్చల తిరుమల రావు, రూరల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు, పగడాల నరేందర్,లింగన్న బోయిన సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ.టి.సి.కోర్సుల అడ్మిషన్లకు నేడే తుది గడువు

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ**

**-172 సీట్లకు గాను సోమవారం నాటికి 25 సీట్లు ఖాళీ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

ఖమ్మం జిల్లాలోని ఐటిఐ లలో ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సుల ప్రవేశాల కొరకు రేపే (అక్టోబర్ 30) తుది గడువు అని, ప్రవేశానికి ఆసక్తి గలవారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ఐటిఐ కళాశాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను ప్రారంభించిందని, మన జిల్లాలో ఉన్న ఐటిఐలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మంజూరై, 6 కోర్సులలో 172 సీట్లు అడ్మిషన్స్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. సోమవారం నాటికి 172 సీట్లలో 147 సీట్లు భర్తీ కాగా, 25 సీట్లు మాత్రమే ఖాళీ ఉన్నట్లు, ఈ కోర్సులతో ఉపాధి అవకాశాలు ఖచ్చితంగా వుంటాయని అదనపు కలెక్టర్ అన్నారు.10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ. కోర్సులు పొందేందుకు అర్హులని అదనపు కలెక్టర్ అన్నారు. జిల్లాలో ఒక సంవత్సరం కాలపరిమితి గల మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్,ఇండస్ట్రియల్ రోబోటిక్స్ & డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్ టూల్ కోర్సులు, రెండు సంవత్సరాల కాలపరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ పర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్), అడ్వాన్స్డ్ సి.ఎన్.సి మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో సీట్లు ఉన్నాయని తెలిపారు.అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులలో జాయిన్ అయ్యేందుకు అడ్మిషన్ కోసం ttps://iti.telangana.gov.in ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకొని ఒరిజినల్ సర్టిఫికెట్లతో (పదవ తరగతి మెమో,బోనఫైడ్ సర్టిఫికెట్,కుల ధృవీకరణ పత్రం,ఆధార్ కార్డ్) ఖమ్మం ఐటిఐ కేంద్రంలో సంప్రదించాలని,ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9100852344, 7095739332 లకు ఫోన్ చేయాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## తణుకు సంత మార్కెట్లో మద్యం విక్రయాలపై స్పందించిన ఎక్సైజ్, పోలీసు అధికారులు.

**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**

తణుకు సంత మార్కెట్ లో మద్యం విక్రయాలు జరుగుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్. పరారైన విక్రేతలను ఫోటోలు, వీడియోలు ఆధారంగా గుర్తించి అరెస్టు చేసిన పోలీసులు. ఎక్సైజ్ సీఐ మణికంఠ రెడ్డి, పట్టణ ఎస్ఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో దాడి, ముగ్గురు అరెస్టు. తణుకు పట్టణానికి చెందిన షేక్ మున్న, కొప్పిశెట్టి శివశంకర్, కొల్లి సుకన్య అరెస్టు. నిందితుల వద్ద రూ. 7800 విలువైన 60 మద్యం బాటిళ్లు స్వాధీనం

## ఎల్ఐసి యాజమాన్యం నూతన నిరంకుశ విధానాలను నిరసిస్తూ ఎల్ఐసి ఏజెంట్ల నిరసన కార్యక్రమం.



తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.

జగ్గయ్యపేట: ఎల్ఐసి యాజమాన్యం అక్టోబర్ 1, 2024 నుండి ప్రవేశపెట్టిన నూతన నిరంకుశ విధానాలకు నిరసనగా ఆల్ ఇండియా యూనియన్ నాయకుల పిలుపుమేరకు శాంతియుతంగా పట్టణంలోని ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం కొనసాగుతుంది. సోమవారం 28వ రోజు బ్రాంచ్ కార్యాలయం వద్ద ఏజెంట్లు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏజెంట్లు ఎల్ఐసి నూతన నిరంకుశ విధానాలకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఎల్ఐసి పాలసీలపై జిఎస్టి రద్దు చేయాలని, పాలసీలను పాత పద్ధతిలోనే కొనసాగించాలని, పాలసీలపై బోనస్ ను పెంచాలని, ఏజెంట్ల డిమాండ్లను ఎల్ఐసి యాజమాన్యం అంగీకరించేంతవరకు నిరసన కార్యక్రమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి బ్రాంచ్ ప్రెసిడెంట్ ఎం కొండయ్య, సెక్రటరీ ఏ సైదులు, ట్రెజరర్ టీ నరేంద్ర కుమార్, జోనల్ ఈసీ మెంబర్ పిసి వెంగళరావు, డివిజన్ జాయింట్ సెక్రటరీ జి మురళి కృష్ణ, ఏజెంట్లు పాల్గొన్నారు.

## తిరుమలలో 31న వీఐపీ బ్రేక్ దర్శనాలు రదు

**-తితిదే**




తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.

తిరుమల: తిరుమలలో ఈనెల 31న వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేసినట్టు తితిదే ఓ ప్రకటనలో తెలిపింది. దీపావళి ఆస్థానం దృష్ట్యా వీఐపీ బ్రేక్ దర్శనాల రద్దు చేయాలని తితిదే నిర్ణయించింది..ప్రొటోకాల్ ప్రముఖులు మినహా.. సిఫార్సు లేఖలపై వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేశామని, ఈనెల 30న సిఫారసు లేఖలు స్వీకరించబోమని అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని సహకరించాలని భక్తులకు తితిదే విజ్ఞప్తి చేసింది..

## పొంగులేటి జన్మదినం సందర్బంగా పెద్దమ్మతల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల**

**-పాల్వంచ మండలం లో అన్నదానాలు**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఉమ్మడి ఖమ్మం జిల్లా :

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా పాల్వంచ మండల పరిధిలోని జగన్నాధపురం పెద్దమ్మతల్లి దేవాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం వందలాది మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్దమ్మ తల్లి దేవాలయంకు చేరుకొని పూజలు చేసారు. ప్రత్యేక పూజల్లో టి సి ఎం ఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు చేశారు. అనంతరం మండలంలో పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.జన్మదినం సందర్భంగా పాల్వంచ మండలంలో నాగారంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కాంగ్రెస్ నాయకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లక్ష్మిదేవిపల్లిలోని అనాదాశ్రమంలో పిల్లలకు,వృద్ధులకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు ధర్మాసోత్ ఉపేందర్,చౌగాని పాపారావు, మంగయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీని తక్షణం అమలు చేయాలి

**-రీ షెడ్యూల్ కాని రుణాలకు మాఫీ వర్తింపజేయాలి**

**-ఖరీఫ్ సహా రైతు భరోసాను విడుదల చేయాలి**

**-తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు**

**-సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:

రైతు రుణమాఫీ విషయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాత్సర్యం చేయడమే కాకుండా దాటవేత ధోరణిని అవలంభిస్తుందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు. రుణమాఫీ విషయంలో గందరగోళం నెలకొందని లక్ష లోపు రుణమున్న రైతులకు కూడా మాఫీ వర్తించలేదని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సిపిఐ ఆధ్వర్యంలో రైతుల రుణమాఫీని తక్షణం పూర్తి చేయాలని కోరుతూ సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు.పెద్ద సంఖ్యలో పాల్గొన్న రైతులను ఉద్దేశించి బాగం హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు లక్షల లోపు రైతుల రుణాలను మాఫీ చేస్తామని హామీ ఇచ్చిందని కాని ఆ హామీని అమలు చేయడంలో విఫలం చెందుతుందన్నారు.బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వారు రుణమాఫీ విషయంలో వాయిదాలు వేస్తూ రావడం రైతులను ఆవేదనకు గురి చేస్తుందన హేమంతరావు తెలిపారు. ప్రభుత్వం చెబుతున్న లెక్కలకు వాస్తవ పరిస్థితులకు భిన్నంగా ఉందని,రేషన్ కార్డు లేని వారికి కుటుంబ సభ్యుల గుర్తింపు ప్రక్రియ పూర్తయి నెలలు గడిచినా రైతుల ఖాతాల్లో రుణమాఫీ జమ కాలేదన్నారు. 2018కు ముందు రుణం తీసుకుని రీ షెడ్యూల్ కాని రుణాలకు కూడా మాఫీ వర్తింపజేయాలని ప్రకృతి వైపరీత్యాలు,వ్యవసాయంలో నష్టాల కారణంగా వ్యవసాయ రుణాలను చెల్లించలేకపోయారని వీటిని కూడా పరిగణలోకి తీసుకోవాలని హేమంతరావు విజ్ఞప్తి చేశారు. రైతు భరోసా విషయంలో ఎకరాకు రూ. 15 వేలు ఇవ్వడాన్ని తాము స్వాగతిస్తున్నామని కాని వర్షాకాలం పంటకు సంబంధించి భరోసా ఇవ్వకపోవడాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. వానాకాలం యాసంగి పంటలకు కూడా రైతు భరోసాను అమలు చేయాలని ఆయన కోరారు. సన్న వడ్లకు మాత్రమే రూ.500 బోనస్ ను వర్తింపజేస్తున్నారని అలా కాకుండా దొడ్డు వడ్లకు సైతం రూ.500 బోనస్ ను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు, పంటల బీమా, రైతు బీమాను పకడ్బందీగా అమలు చేయాలని పంటల బీమా లేని కారణంగా ఇటీవల కురిసిన వర్షాలకు అపార నష్టం వాటిల్లిందని రైతులు కోలుకోలేనివిధంగా దెబ్బతిన్నారని అదే బీమా ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదని హేమంతరావు తెలిపారు. రుణమాఫీని తక్షణం రైతుల ఖాతాల్లో జమ చేయాలని లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామన్నారు.రైతాంగ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని వ్యవసాయ రంగం రోజు రోజుకు సంక్షోభంలోకి కూరుకుపోతుందని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయాలని హేమంతరావు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్,సహాయ కార్యదర్శి దండి డాసురేష్,రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా,రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్,కొండపర్తి గోవిందరావు, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఏపూరి లతాదేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, బిజి క్లెమెంట్, మిడికంటి వెంకటరెడ్డి,మేకల శ్రీనివాసరావు, తోట రామాంజనేయులు,రావి శివరామకృష్ణ, రామ్మూర్తి, ఏపూరి రవీంద్రబాబు, యడ్లపల్లి శంకరయ్య, నానబాల రామకృష్ణ, రమేష్, పుచ్చకాయల సుధాకర్ ,వెంకట నర్సయ్య,కూచిపూడి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కళాక్షేత్రంలో కళాకారుల విగ్రహాలను ఏర్పాటు చేయాలి

**-విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

**-విద్యార్థి నాయకుల అరెస్టుతో ఉద్రిక్త పరిస్థితులు**





తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

హనుమకొండ బాలసముద్రంలో ప్రభుత్వం సుమారు 100 కోట్లతో నిర్మించిన కళాక్షేత్రంలో,తెలంగాణ కోసం పాటలు పాడి, కళారూపాలను ప్రదర్శించి, తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక సాధనలో పాలుపంచుకున్నటువంటి కళాకారుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు సోమవారం భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా టి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కన్నం సునిల్ ఎస్ ఐ ఎస్ ఓ రాష్ట్ర అధ్యక్షులు దూడపాక నరేష్ మాట్లాడుతూ.....తెలంగాణ కళా రూపాలను జానపదాలు,ఒగ్గు కథ,బుర్రకథ లాంటి కళారూపాలతో మన తెలంగాణ గొప్పతనాన్ని భారతదేశ వ్యాప్తంగా చాటిచెప్పి, పద్మశ్రీ అవార్డు సాధించినటువంటి కళాకారుల విగ్రహాలను కళాక్షేత్రం లో ఏర్పాటు చేయాలని,గత మూడు నెలలుగా ఉద్యమిస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేని విద్యార్థి సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.కళలకు సంబంధంలేని కళాకారులతో సంబంధం లేనటువంటి వ్యక్తుల పేర్లు,అదేవిధంగా వారి విగ్రహాలను కళాక్షేత్రంలో ఏర్పాటు చేయడం అనేది తెలంగాణ కళలను,కళాకారులను అవమానించడమేనని విద్యార్థులు ఆరోపించారు.వెంటనే కళాక్షేత్రంలో కళాకారుల విగ్రహాలను ఏర్పాటు చేసి కళాకారుల యొక్క గొప్పతనాన్ని వాళ్ళ ప్రతిభను భవిష్యత్ తరాలకు తెలియపరిచే విధంగా, కళాక్షేత్రంలో కళాకారుల యొక్క విగ్రహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా హన్మకొండ చౌరస్తా నుండి బాలసముద్రం కళాక్షేత్రం వరకు జరిగిన భారీ ర్యాలీలో విద్యార్థులు వందలాదిగా పాల్గొని విజయవంతం చేశారు.కళాక్షేత్రం వద్ద పోలీసులకు విద్యార్థులకు మధ్య తోపులాట జరగడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దింతో విద్యార్థి నాయకులను పోలీసులు అరెస్టు చేసి సుబేదారి పోలీస్ స్టేషన్ తరలించారు.తెలంగాణకు సంబంధించి నటువంటి గద్దర్, చుక్క సత్తయ్య,మిద్దె రాములు, చిందు ఎల్లమ్మ, సాయి చందు,బెల్లి లలిత, నేరెళ్ళ వేణుమాధవ్, వరంగల్ శంకరన్న, సారంగపాణి, గుస్సాడీ నృత్యంలో ప్రతిభను కనబరిచి పద్మశ్రీ అవార్డు సాధించినటువంటి కనకరాజు వంటి వారి విగ్రహాలను కళాక్షేత్రంలో ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళాకారులను కళాకారుల యొక్క గొప్పతనాన్ని అవమానించే విధంగా,చిన్న చూపు ఇదే చూసే విధంగా ప్రవర్తిస్తే మాత్రం భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కళాకారులను, కవులను, మేధావులను విద్యార్థులందరినీ ఏకం చేసి కళాక్షేత్రంలో కళాకారుల విగ్రహాలు పెట్టేంత వరకు ఉద్యమం చేస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు దూడపాక నరేష్ మరియు తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్ అదేవిధంగా విద్యార్థి సంఘాల నాయకులు ఠాగూర్, మణితేజ,కుమార్, కలాం,

# ఖమ్మం వరంగల్ క్రాస్ రోడ్ లో ఘనంగా జరిగిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం**





తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

స్థానిక వరంగల్ క్రాస్ రోడ్ లో యువజన కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గం నాయకుడు భూక్య సురేష్ నాయక్ ఆధ్వర్యంలో పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శీనన్న ఆఫీస్ ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్,జిల్లా నాయకురాలు బేబీ స్వర్ణ కుమారి, హాజరయ్యారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్,రిబ్బన్ కత్తిరించి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు.తంబూరి దయాకర్ రెడ్డి చేతుల మీదుగా 10 కేజిల భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు,అనంతరం నాయకులు మాట్లాడుతూ పొంగులేటి శీనన్న జన్మదినోత్సవం ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్న శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు,అలాగే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు,అన్నదాన కార్యక్రమాలు,ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా శీనన్న జన్మదిన వేడుకలు ఒక పండుగ వాతావరణం నెలకొందన్నారు. జిల్లా అభివృద్ధికి శీనన్న చేస్తున్న కృషిని కొనియాడారు.అనేక విప్లవాత్మక నిర్ణయాలతో పేద,బడుగు,బలహీన వర్గాలు ఆనందోత్సవాల్లో ఉన్నాయని తెలిపారు,పొంగులేటి శీనన్న చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలు ఆదర్శంగా తీసుకొని నేడు శీనన్న జన్మదిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ శ్రేణులు చేస్తున్న సేవ రక్తదాన శిబిరాలను అభినందనీయమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ నాయకులు మద్ది మల్లారెడ్డి,కర్లపుడి భద్రకాళి,దారవత్ రాంమూర్తి నాయక్,మద్ది శ్రీనివాస్ రెడ్డి, గోనె భుజంగ రెడ్డి,తమ్మినేని నవిన్,సోమ వెంకట్ రెడ్డి,కే.వి.చారి,బోడా వెంకన్న, కందుకూరు వెంకట్ నారాయణ,చిన్ని కృష్ణారావు,తోట వీరభద్రం,బానోత్ పాప,మద్ది వీరారెడ్డి,మద్ది కిషోర్ రెడ్డి,నాగళ్ళ శ్రీనివాస్ రావు,కల్లెం శేషిరెడ్డి,దండ్యల వెంకటేశ్వర్లు,అంబటి సుబ్బారావు,కొమ్మినేని వెంకటేశ్వరరావు,అజ్మీర అశోక్, ఇప్తికార్ హుస్సేన్,మహేష్,కోటి రమణ,బానోత్ కిరణ్,బేతంపూడి మదు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రెడిటేషన్ల జీవో 1395ను సవరించాలి

-మీడియా అకాడమీ ఛైర్మన్ ఏకపక్ష నిర్ణయాలను అడ్డుకోవాలి
-విధి విధానాల కమిటీలో జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వాలి
-మంత్రి పొంగులేటికి టీడబ్ల్యూజేఎఫ్ విజ్ఞప్తి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డులకు సంబంధించి నియమ నిబంధనల మార్పు కోసం ప్రభుత్వం జారీ చేసిన జీవో 1395 లోపభూయిష్టంగా,ఏకపక్షంగా ఉందని, ఈ జీవోను వెంటనే సవరించి ప్రభుత్వం వేసిన అన్ని జర్నలిస్టు సంఘాలకు,చిన్న పత్రికలకు, మహిళా జర్నలిస్టులకు అవకాశం కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, ఎల్గొయి ప్రభాకర్, తదితరులు శనివారం రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఇటు ప్రభుత్వానికి, అటు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ గురుతర బాధ్యతలను నిర్వర్తిస్తున్న జర్నలిస్టులు సమాజం బాగోగులే లక్ష్యంగా పనిచేస్తూ సర్కారుకు సహకరిస్తున్నారని, అలాంటి జర్నలిస్టులకు గుర్తింపు కోసం ప్రభుత్వం సమాచార శాఖ నుంచి అక్రెడిటేషన్ కార్డులను ఇస్తున్నదని అన్నారు. తెలంగాణలో 2015లో అక్రెడిటేషన్ రూల్స్ తో పాటు జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం కల్పిస్తూ జీవో 239ను అప్పటి ప్రభుత్వం విడుదల చేసిందని, రూల్స్ ఫ్రేమ్ చేయడానికి మాజీ సంపాదకులు రామచంద్ర మూర్తి నేతృత్వంలో అల్లం నారాయణ, కే. శ్రీనివాస్ రెడ్డి, క్రాంతికిరణ్, కే శ్రీనివాస్ ఇతర సీనియర్ ఎడిటర్లతో కలిపి కమిటీ వేసి అక్రెడిటేషన్ ల మార్గదర్శకాలు రూపొందించారని తెలిపారు. వాటిని జీవో 239 ద్వారా ఆమోదించి గత పదేండ్లుగా అమలు చేస్తున్నారని, అయితే తాజాగా అక్రెడిటేషన్ రూల్స్ మార్చేందుకు ప్రభుత్వం జీవో 1395ను జారీ చేసిందని, అయితే ఈ జీవో అసంబద్ధంగా ఉందని అన్నారు.ఈ జీవోకు సవరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ జీవోలో సీనియర్ ఎడిటర్ లు కాకుండా మీడియా అకాడమీ ముసుగులో ఉన్న ఒక జర్నలిస్టు యూనియన్ చెందిన వారికే ప్రాతినిధ్యం కల్పించారని ఆరోపించారు. గతంలో ఇచ్చిన జీవో 239 ప్రకారం మూడు జర్నలిస్టు సంఘాలకు అవకాశం ఇవ్వాలని, కానీ ఇవ్వలేదని, అలాగే చిన్న పత్రికలను, మహిళా జర్నలిస్టులను పట్టించుకోలేదని వారు మంత్రితో తెలిపారు. మీడియా అకాడమీ కనుసన్నల్లో ప్రభుత్వం ఏకపక్షంగా జారీ చేసిన ఈ కొత్త జీవోను ఖచ్చితంగా సవరించిన తరువాతే అక్రెడిటేషన్ కార్డుల నిబంధనలపై నిర్ణయం తీసుకోవాలని కోరారు. గతంలో నిబంధనలు రూపొందించిన పెద్దమనుషులే మళ్లీ ఇప్పుడు కొత్త నిబంధనల జపం చేస్తున్నారని, మీడియా అకాడమీ ముసుగులో ఉన్న ఒక యూనియన్ గానీ, మీడియా అకాడమీ గానీ జర్నలిస్టుల అక్రెడిటేషన్ల విషయంలో వాస్తవాలు చెప్పడం లేదని విమర్శించారు. తన ప్రాబల్యాన్ని పెంచుకునేందుకు ఆ యూనియన్ తప్పుడు చర్యలకు పాల్పడుతుందని, దానికి మీడియా అకాడమీ ఛైర్మన్ మద్దతు ఇస్తూ ప్రభుత్వాన్ని జర్నలిస్టుల్లో పలుచన చేసే ప్రయత్నం జరుగుతుందని అన్నారు. ఏకపక్ష ధోరణి, తప్పుడు నిర్ణయాల వల్ల ప్రభుత్వం విమర్శలకు గురయ్యే అవకాశం ఉందని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పునరాలోచించి తాజా జీవో 1395ను సవరించాలని వారు కోరారు. జర్నలిస్టు సంఘాలతో పాటు చిన్నపత్రికలకు, మహిళా జర్నలిస్టులకు కమిటీలో అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ హనుమంతరావుకు ఇచ్చే వినతి పత్రాన్ని జాయింట్ డైరెక్టర్ జగన్ కు సమర్పించారు. మంత్రిని కలిసిన వారిలో ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శులు సలీమా, చంద్రశేఖర్, రాజశేఖర్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి, హెచ్ యూజే కార్యనిర్వాహక కార్యదర్శి నాగవాణి, పి.విజయ తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రైతులకు పంటలపై అవగాహన




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** వినూత్న లయన్స్ క్లబ్ ఆఫ్ హన్మకొండ ఆధ్వర్యంలో రైతులకు పంటలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ధర్మపురం గ్రామంలో ని రైతులకు పంటలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి వారిని ప్రోత్సహించే విధంగా ప్రోత్సాహక బహుమతులు అందజేశారు అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న రైతులను సన్మానించి,భోజన సౌకర్యాలని లైన్స్ క్లబ్ ఆఫ్ వినూత్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వినూత్న లైన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ రొండ్ల రాజిరెడ్డి, ధనలక్ష్మి, జానకి, గోపాలరెడ్డి, సంతోష, అనిత, సృజన క్లబ్ సభ్యులు,80 మంది రైతులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవర్.



**తరంగాలు/నల్లగొండ ఆర్సీ:** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవర్ నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. సోమవారం వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు హైవే మీద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.తల్లంపాడు గ్రామం నేషనల్ హైవే పై మోటార్ సైకిల్ ను లారీ ఢీకొట్టగా భర్త మరణాపాయ స్థితిలో ఉన్నాడు. భార్య అక్కడికక్కడే మృతి చెందింది. లారీ టైర్ భార్య మీద నుంచి వెళ్లిపోవడంతో భార్య నుజ్జునుజ్జయి అక్కడకక్కడే మరణించింది. భర్తకు మరణాపాయ స్థితిలో ఉండగా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన వారిది నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామం ఆవుల లక్ష్మినారాయణ,పద్మ తోడేలగూడెం పంక్షన్ కు వెళ్ళి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. భర్తను 108 వాహనంలో ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్




**తరంగాలు /నల్లబెల్లి :** నిషేధిత గంజాయిని తరలిస్తున్న నిందితుడిని వరంగల్ జిల్లా నల్లబెల్లి పోలీసులు అరెస్టు చేశారు.నిందితుడి నుంచి 6,17,250 రూపాయల విలువగల సుమారు 24.069 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై ప్రశాంత్ బాబు వివరాలను వెల్లడించారు. సోమవారం ఉదయం సుమారు 10గంటల సమయంలో ఎస్సై ప్రశాంత్ బాబు తమ సిబ్బందితో కలిసి నల్లబెల్లి లో పెట్రోలింగ్ పూర్తి చేసున్నారు. అనంతరం కే బీ ఎస్ స్కూల్ రుద్రగూడెం ఎన్ హెచ్ -365 రహదారి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా తెలుగు రంగు కారులో ప్రయాణిస్తున్న వారు పోలీసులను చూసి వారి వాహనాన్ని కొద్ది దూరంలో నిలిపివేశారు. ఆ కారును నడుపుతున్న వ్యక్తి పారిపోతుండగా పోలీసులు హుటాహుటిన కారు వద్దకు వెళ్లి తనిఖీ చేశారు. ఇతనికిలో కారు డిక్కిలో టేపుతో చుట్టబడిన పసుపు రంగు ప్యాకెట్లను పోలీసులు గుర్తించారు. కూర్చొని ఉన్న మరొక వ్యక్తిని ఈ ప్యాకెట్లలో ఏముందని ప్రశ్నించగా తెలుగు రావడంలేదు. హిందీ భాషలో మాట్లాడుతూ ఎండు గంజాయి ఉందని తెలిపాడు. పోలీసులు పై అధికారులకు సమాచారం అందించి పంచుల సమక్షంలో విచారించాగా అతని పేరు మనతోషిదే, ఒరిస్సా రాష్ట్రం, మల్కనగిరి జిల్లా, మలబరం మండల కేంద్రానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. తను చేసే సెంట్రింగ్ పనితో జెల్సాలు చేయడానికి డబ్బు సరిపోకపోవడంతో అదే గ్రామానికి చెందిన శ్యామల దేవ్ తో పరిచయం ఏర్పారుచుకొని ఎలాగైనా డబ్బు సంపాదించాలనుకున్నాడు. దానికి గంజాయి కొని విక్రయించడం సులభమైన మార్గమని నమ్మి గంజాయి రవాలకు తెరలేపారు. సోమవారం ఇప్పటిలాగే లోని సీలేరు నుండి గంజాయిని కొనుగోలు చేసి దానిని కారు డిక్కీలో పొందుపరిచి, భద్రాచలం నుండి బయలుదేరి ఎటునాగారం నుంచి ములుగు రోడ్డు మీదుగా వరంగల్ కు వెళ్లి గంజాయిని విక్రయించే క్రమంలో పోలీసులు పట్టుకున్నట్లు నిందితుడు తెలిపారు.మరో నిందితుడు శ్యామల దేవ్ పరారీలో ఉన్నట్లు వారిని త్వరలోనే పట్టుకుంటామని అన్నారు.నిందితుడు ఉపయోహించిన కారుతో పాటు సెల్లఫోన్ స్వాదినం చేసుకుని కేసునమోదు చేసినట్లు ఎస్సై ప్రశాంత్ బాబు తెలిపారు.

## ఎంపీ వద్దిరాజు రవిచంద్రను సదస్సుకు ఆహ్వానించిన ఏ పి టి ఏ కన్వీనర్



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ (ఏ పి టి ఏ) ప్రతినిధులు తమ ఆధ్వర్యంలో జనవరి 4,5వ తేదీలలో హైదరాబాద్ నగరంలో జరిగే సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరు కావలసిందిగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఆహ్వానించారు.ఎంపీ రవిచంద్రను సదస్సు కన్వీనర్ సాగర్ లగిశెట్టి ఆధ్వర్యాన అసోసియేషన్ ప్రతినిధులు వినయ్ వెలివెల,రాజేష్ తంగెళ్లమూడి,దొరరాజు, హరీష్ ముమ్మారెడ్డిలు కలిసి పుష్ప గుచ్ఛమిచ్చి ఆహ్వానపత్రికను అందజేశారు.హైదరాబాద్ హైటెక్స్ ప్రాంగణంలో జరిగే ఈ గ్లోబల్ బిజినెస్ కాన్ఫరెన్స్ కు మన దేశంలోని పలు ప్రాంతాల నుంచే కాకుండా అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, కెనడా తదితర దేశాలకు చెందిన పారిశ్రామికవేత్తలు,వ్యాపారవేత్తలు సుమారు 3,000మంది హాజరవుతారని వారు తెలిపారు ఈ సందర్భంగా మీసాల చంద్రయ్య, సుంకర బాలకిషన్, ఆకుల రజిత్ తదితరులు పాల్గోన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి సత్తా చాటాలి

-గోగిరెడ్డి లచ్చి రెడ్డి



**యాచారం, తరంగాలు** బిజెపి సభ్యత్వం నమోదు ప్రక్రియలో భాగంగా బిజెపి మండల అధ్యక్షులు తాంద్ర రవీందర్ ఆధ్వర్యంలో యాచారం మండలంలోని చౌదరపల్లి, మంథన్ గౌరెల్లి పలు గ్రామాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. సభ్యత్వం నమోదు ఇంకా రెండు రోజులు మాత్రమే సమయం ఉందని, తొందరగా పూర్తి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోగిరెడ్డి లచ్చి రెడ్డి సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వచ్చే స్థానిక ఎన్నికలలో బిజెపి అత్యధికంగా సర్పంచ్ లు, ఎంపీటీసీ లు గెలిచే విధంగా ఇప్పటి నుండే ప్రయత్నం చేయాలని, కాంగ్రెస్ పార్టీ పని ఖతం అయిందని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# నెక్కొండ మండలంలో సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి

**-బి.ఆర్.యస్ నేతల డిమాండ్**



**తరంగాలు /నర్సంపేట ఆర్సీ :** నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు నెక్కొండ మండలంలో బి.ఆర్.యస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో పత్రిక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గాన్ని మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హెల్త్ హబ్ గా తయారు చేయడం జరిగింది. అందులో నర్సంపేటకు ఎవరు ఊహించని మెడికల్ కళాశాల నర్సింగ్ కళాశాల జిల్లా హాస్పిటల్ ను ఏర్పాటుచేసి నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొని వచ్చారు. అదేవిధంగా నెక్కొండ మండలానికి కూడా సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేయడం కోసమే ఆనాటి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చేత ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగింది. దురదృష్టవశాత్తు ప్రభుత్వం మారడంతో ఆ ప్రతిపాదన ముందుకు సాగలేదు. అదేవిదంగా నర్సంపేట లో ఉన్న సివిల్ హాస్పిటల్ వర్ధన్నపేటకు తరలిస్తున్నారని సమాచారం. కావున ఇప్పుడున్న నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నెక్కొండలోని సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేసి నిరుపేదలకు వైద్య సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. నెక్కొండ లో సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేస్తే నెక్కొండ మండల ప్రజల తో పాటు చుట్టూ పక్క మండలాల పరిసర గ్రామాల పేద ప్రజలు వైద్యం చేయించుకోవడానికి వీలుగా ఉంటుందని తెలిపారు. కావున ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి మీద దృష్టి పెట్టక కేవలం టిఆర్ఎస్ నాయకులను,కార్యకర్తలను అనగదొక్కాలని చూస్తున్నారని,మీరు ఎంత అనగాదొక్కాలని చూసినా మా పార్టీ నాయకులు కార్యకర్తలు అంతకు రెట్టింపు ఉత్సహంతో పని చేస్తారని తెలిపారు. నెక్కొండలో సివిల్ హాస్పిటల్ ఏర్పాటు చేయకపోతే ఈ దీపావళి పండగ తరువాత మండల వ్యాప్తంగా టిఆర్ఎస్ పార్టీ తరుపున పెద్ద ఎత్తున్న నిరసన కార్యక్రమాలు చెపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరన్న,మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్,మాజీ జడ్పీటీసి సరోజ హరికిషన్ నాయక్,సొసైటీ చైర్మన్ మారం రాము, నాయకులు కొమ్ము రమేష్ యాదవ్,మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,తాటిపల్లి శివకుమార్,మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య,గాదె భద్రయ్య,కారింగుల సురేష్ గౌడ,వాగ్య నాయక్,లింగ్య,తోట సాంబయ్య,బొల్లెబోయిన విరస్వామి,పట్టణ మాజీ ఉప సర్పంచ్ దేవానబోయిన విరభద్రం,దాసరి శ్రీనివాస్, మాతంగి రాజు,ఖలీల్, సూరయ్య, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన..

**-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్.**



**తరంగాలు/నర్సంపేట ఆర్సీ :** మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడ వెంకన్న తండ్రి ఎడ ఎంకులు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ ఎంకులు భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,గ్రామ పార్టీ అధ్యక్షులు వంగాల బాబు, గ్రామ నాయకులు బండారి అనిల్ కుమార్,పొలబోయిన వెంకన్న, మల్లం మల్లయ్య, చెట్టబోయిన మధు,ఏడ యాదగిరి,గుజ్జేటి సురేష్, మల్లం భాస్కర్,బొయిని నర్సయ్య,వంగ శంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



**తరంగాలు/పర్వతగిరి:** సోమవారం రోజు పర్వతగిరి మండలం ఏబి తండ గ్రామం లోని చాంప్లా తండాలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పిడిఎఫ్ నిధులతో మంజూరైన రోడ్డు పనులను ప్రారంభించి మాట్లాడిన శ్రీనివాస నాయక్. ప్రజా ప్రభుత్వంలో మారుమూల తండాలకు సిసి రోడ్లు బీటీ రోడ్డు ఇతర సంక్షేమ పథకాలు అందించే ప్రభుత్వం ఇది కాంగ్రెస్ ప్రభుత్వం అని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ప్రజా ప్రభుత్వంలో హరిజన గిరిజన తండాలు హరిజనవాడ లకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని శ్రీనివాస్ నాయక్ అన్నారు. గత ప్రభుత్వం మాటలు చెప్పినది తప్ప అభివృద్ధి పనులు శూన్యమని శ్రీనివాస్ నాయక్ అన్నారు. గత ప్రభుత్వంలో ప్రత్యేక గ్రామపంచాయతీలు ఏర్పాటు చేశారు తప్ప నిధులను కేటాయించలేదని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ప్రజా సంక్షేమ కోసం తమ నాయకుడు వర్ధన్నపేట శాసనసభ్యులు అహర్నిశలు కృషి చేస్తున్నారని శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబి తాండ గ్రామ పార్టీ అధ్యక్షుడు మాలుతి రవి,గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కిషన్ నాయక్,రమేష్ నాయక్ శ్రీనివాస్, జడ్పీ కో-ఆప్షన్ మాజీ ఎండీ సర్వర్,చింత నెక్కొండ గ్రామ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్,ధూప తండా గ్రామపంచాయతీ అధ్యక్షుడు తిరుపతి,నాయక్ మోహన్ నాయక్,వీరితోపాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## డివిజన్ ప్రధాన కార్యదర్శిగా నమిడ్ల సురేష్

**-నియామాక పత్రం అందజేసిన రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్,మహిళా అధ్యక్ష రాలు జ్యోతి రెడ్డి....**



**తరంగాలు/ చెన్నారావుపేట :** చెన్నారావుపేట మండలం లింగపురం గ్రామానికి చెందిన నమిడ్ల సురేష్ ను తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరం డివిజన్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్,మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు నందగిరి రజినీకాంత్ డివిజన్ ప్రధాన కార్యదర్శిగా నమిడ్ల సురేష్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా నమిడ్ల సురేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నన్ను నియమించిన రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీకి,డివిజన్, మండల కమిటీల నాయకులకు అందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఉద్యమకారులకు ఎప్పుడు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ,ఉద్యమ కారుల సమస్యల పరిస్కారానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కౌడగాని రాజీరు,జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి,జిల్లా మీడియా అధికార ప్రతినిధి నర్మెట యాదగిరి,డివిజన్ కన్వీనర్ బొట్ల పవన్,నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు సింగారపు సు సునీల్ ,నల్లబెల్లి అధ్యక్షులు భాస్కర్ ,తీగల అశోక్,మెగం తదితరులు పాల్గొన్నారు.

## కాసాని వీరేశంను కలిసిన నేతాజీ యువజన మండలి సభ్యులు




**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన కాసాని వీరేష్ ముదిరాజును నేతాజీ యువజన మండలి సభ్యులు హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. అధ్యక్షులు ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించడం జరిగింది. ఎన్ వై ఎం ఆధ్వర్యంలో నిర్వహించే కబడ్డీ క్రీడలకు, క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వీరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ వై ఎం మాజీ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్, దొంతర బోయిన భాస్కర్, సభ్యులు ఎలగందుల మహేష్, పలారం బండి మధు, మాటూరి గణేష్,యాస సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నూతన శానిటేషన్ ఇన్స్పెక్టర్ ను సన్మానించిన కార్పొరేటర్



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** బల్దియా ప్రజా ఆరోగ్య విభాగంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నందు మార్పులు జరిగాయి. 26వ డివిజన్ లో నూతనంగా శానిటేషన్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన గోల్కొండ శ్రీనివాస్ కి స్థానిక కార్పొరేటర్ బాలిన సురేష్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ గోల్కొండ శ్రీనివాస్ ని కార్పొరేటర్ బాలిన సురేష్ శాలువతో సత్కరించారు. స్థానిక యూత్ కాంగ్రెస్ నాయకులు రేపూడి కిషోర్ పూల మొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్టర్ ఖాజా పాషా,స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు రేపూడి భాస్కర్,జవాన్ లు కొమ్ము తిలక్, రణధీర్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి

**-సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న డిమాండ్**

**-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కు వినతిపత్రం అందజేత**



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** సోమవారం రోజున కేసముద్రం మండల కేంద్రంలోని రైతు సంఘం,సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సంఘ నాయకులు వ్యవసాయ మార్కెట్ లోని పత్తి యార్డును సందర్శించారు. అనంతరం రైతు సంఘం నాయకులు బొబ్బల యాకూబ్ రెడ్డి,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న మాట్లాడుతూ అకాల వర్షాలతో ఈ ఏడాది పత్తి దిగుబడి చాలా తగ్గిపోయిందనీ ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ లేకున్నా బయట కొనుగోలు ఎక్కువయ్యాయని దీనివల్ల రైతులకు గిట్టుబాటు ధర రాకుండా పోతుందని రైతులు నష్టపోతున్నారని అన్నారు. వెంటనే కేసముద్రం వ్యవసాయ మార్కెట్ పరిధిలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించి పత్తి రైతులకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించాలని కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి కి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మెమోరాండం ఇవ్వడం అయినది. ఈ కార్యక్రమంలో మారుతినేని పాపారావు,అల్పుగొండ సావిత్ర,నీరుటి జలంధర్,చంద వెంకన్న,సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు పాల్గొన్నారు.

## ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు

**-రాజు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ లో సోమవారం రోజున గ్రీవెన్స్ డే సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రాజారాం స్పెషల్ ఫీజుల పేరుతో విద్యార్థుల వద్ద అదనపు డబ్బులు వసూలు చేస్తున్న విషయంపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థులు చదువు కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రభుత్వ కళాశాల నడుపుతున్నటువంటి పరిస్థితులలో అదనపు ఫీజుల పేరుతో ప్రైవేట్ కళాశాల స్థాయిలో విద్యార్థుల నుండి అక్రమంగా ఫీజులు వసూలు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి విద్యార్థుల నుండి వసూలు చేసిన అదనపు డబ్బులను తిరిగి చెల్లించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థులు అందరిని సమీకరించి ఉన్నత విద్యాశాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసుల నరేష్ డివైఎఫ్ఐ జిల్లా నాయకులు వడ్డేమాన్ విప్లవ్, భువనగిరి గణేష్ ,మధ్యబోయిన సుందర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెసు కార్యకర్త కుటుంబానికి ఆర్థిక చేయూత

**-అందించిన తాజామాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు మజ్జిగ రవీందర్ తండ్రి సీనియర్ కాంగ్రెసు నాయకులు మజ్జిగ యాదయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించి వారి పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్ఫూర్తితో వారి కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ గారు 5000-/ రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు యాస లక్ష్మారెడ్డి,పిఎసిఎస్ ఛైర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేష్ గౌడ్,పిఎసిఎస్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, నాయకులు ఎద్దు వెంకన్న, పైళ్ల దామోదర్ రెడ్డి, దొంతరబోయిన భాస్కర్,రంగ స్వామి,కోరే కనకయ్య,కోరే మల్లేష్,దిగోజు శ్రీనివాసచారి,ఉగ్గె నరేష్,కోరే యాదయ్య,కోరే పాండు,మాధ రాంబాబు,బూడిద శేఖర్, చిత్తర్ల అనిల్,మజ్జిగ ఎలెందర్,తవిటి రాజు,తొండల అనిల్, దిగోజు సురేంద్రచారి,లోడి మహేష్,కొండపల్లి సాంబ,మజ్జిగ రామనర్సయ్య, నర్సయ్య, శ్రీశైలం ,కొమురయ్య, ఐలయ్య, కొంగరి ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# వారిపై సీరియస్‌గానే చర్యలు తీసుకోబోతున్నా




అలియాభట్‌టీవలి కాలంలో సోషల్‌మీడియాలో తనపై వస్తున్న ట్రోల్స్ గురించి ఆగ్రహం వ్యక్తం చేసింది బాలీవుడ్ భామ అలియాభట్. అందం కోసం తాను ప్లాస్టిక్ సర్జరీలు చేయించుకున్నదని, తను నవ్వే తీరు అస్సలు బాగోదని వీడియోల ద్వారా కొందరు చేస్తున్న దుష్ప్రచారంపై అలియా మండిపడింది. 'కొందరైతే నేను అనారోగ్యం బారిన పడ్డానని దారుణమైన ప్రచారానికి దిగారు' అని అలియా వాపోయింది. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇష్టానుసారం ప్రచారం చేసేవారు జాగ్రత్తగా ఉండాలని ఆమె హెచ్చరించింది ఇంకా మాట్లాడుతూ 'ఎలాంటి సాక్ష్యాలు లేకుండా పోస్టులు పెట్టడం చట్టప్రకారం నేరం. కేవలం వ్యూస్ కోసం ఇలాంటి చవకబారు పనులు చేస్తున్నారు. ఆ పోస్టలకు జుగుప్సాకరమైన కామెంట్స్ పెట్టేవాళ్లలో మహిళలు కూడా ఉండటం సిగ్గుచేటు. ఈ ధోరణి ఎప్పటికైనా ప్రమాదమే. ఈ విషయంలో ఇకపై సీరియస్‌గానే చర్యలు తీసుకోబోతున్నా.' అని హెచ్చరించింది. ఇటీవలే 'జిగ్రా' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చింది అలియా. యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద పరాజయం పాలైంది. ఈ నేపథ్యంలో ఈ సినిమాతో పాటు అలియా వ్యక్తిగత జీవితంపై కొందరు సోషల్‌మీడియాలో నెగెటివ్ ప్రచారం చేస్తున్నారు.

## మన్మధుడికి కూడా మతి పోవాల్సిందే.

మిల్కీ బ్యూటీ తమన్నా టాలీవుడ్ లో సినిమాలు తగ్గించేసింది. చివరిగా మెగాస్టార్ చిరంజీవి నటించిన భోళాశంకర్ సినిమాలో కనిపించింది. ఆ సినిమా నిరాశపరచడంతో ఇప్పుడు ఈ అమ్మడు దృష్టి మొత్తం బాలీవుడ్ పైనే పెడుతోంది. ఒకప్పుడు టాలీవుడ్ లో ఈ చిన్నది స్టార్ హీరోయిన్.. తక్కువ సమయంలోనే బాగా క్లిక్ అయ్యింది తమన్నా. అలాగే ఈ అమ్మడు చేసిన సినిమాలన్నీ మంచి విజయాన్ని అందుకున్నాయి. తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరి సరసన సినిమాలు చేసింది. అలాగే డాన్స్ లోనూ దుమ్మురేపుతోంది ఈ బ్యూటీ. ప్రస్తుతం ఈ చిన్నది బాలీవుడ్ లో వెబ్ సిరీస్ లతో క్రేజ్ తెచ్చుకుంది. అలాగే స్పెషల్ సాంగ్స్ లోనూ మెప్పిస్తుంది. ఇటీవల అక్కడ స్త్రీ 2 సినిమాలో స్పెషల్ సాంగ్ చేసి క్రేజ్ తెచ్చుకుంది. బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన తర్వాత తమన్నా గ్రామర్ ట్రీట్ డబుల్ అయ్యింది. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తుంది ఈ అమ్మడు. అందుకు తగ్గట్టుగానే సోషల్ మీడియాలో వేడి పుట్టించే ఫొటోలు, వీడియోలు షేర్ చేస్తుంది ఈ వయ్యారి భామ. తాజాగా పింక్ కలర్ డ్రస్ లో దేవకన్యలా మెరిసింది ఈ భామ. వెన్నెల అందాన్ని తనలో నింపుకుంది.. అంటూ కుర్రకారు ఈ ముద్దుగుమ్మ ఫోటోలకు కామెంట్స్ చేస్తున్నారు. నిజంగా తమన్నా ఫోటోలు వారెవ్వా అనిపిస్తున్నాయి.




# అలాంటి ప్రయత్నం చేయలేదు

**నయనతార**

హీరోయిన్లు తాము చేసే సినిమాల గురించే కాకుండా ఇతర విషయాలపైనా వార్తల్లో నిలుస్తుంటారు. అందులో వారి ప్రమేయం ఉండొచ్చు ఉండకపోవచ్చు. ఒక్కోసారి ఏ సంబంధం లేకుండానే వార్తలకెక్కుతారు. తాజాగా అలాంటి వార్తలపై నయనతార మండిపడ్డారు. తాను ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నట్లు గతంలో వచ్చిన వార్తలను ఆమె ఖండించారు. దేవుడు ఇచ్చిన తన ముఖాన్ని మార్చుకోవాలని ఎప్పుడూ ప్రయత్నించలేదని, ఆ ఆలోచన కూడా రాలేదని తెగేసి చెప్పారు. నయన్ ఇండస్ట్రీ లో అడుగుపెట్టిన కొన్నాళ్ల తర్వాత పలు చిత్రాల్లో ఆమె ముఖం తొలి సినిమాలో కంటే సన్నగా కనిపించింది. దీంతో ఆమె ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నారనే రూమర్స్ మొదలయ్యాయి. తాజాగా నయనతార వాటికి ఫుల్‌స్టాప్ పెట్టారు. ఆదివారం ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె దీనిపై మాట్లాడారు. "నా కనుబొమ్మలు అంటే నాకు చాలా ఇష్టం. వాటి ఆకారం ఎప్పుడూ మారుస్తూ ఉంటాను. ప్రతి రెడ్ కార్పెట్ ఈవెంట్లకు ముందు వాటిని మార్చుతుంటాను. వాటి కోసం ఎంతో సమయాన్ని కేటాయిస్తాను. కనుబొమ్మల ఆకారం మారినప్పుడల్లా ముఖంలో మార్పు కనిపిస్తుంది. బహుశా అందుకే నా ముఖంలో మార్పులు వచ్చాయని ప్రజలు అనుకొని ఉంటారు. వాళ్లు అనుకున్నది నిజం కాదు.. అలాగే డైటింగ్ వల్ల కూడా నా ముఖంలో మార్పులు రావచ్చు. ఒక్కోసారి బుగ్గలు వచ్చినట్లు కనిపిస్తుంటాయి. ఇంకోసారి అవి లోపలికి వెళ్లినట్లు అనిపిస్తుంటుంది. కావాలంటే మీరు నన్ను గిచ్చి చూడొచ్చు.. నా శరీరంలో ఎక్కడా ప్లాస్టిక్ ఉండదు" అని నయనతార అన్నారు. ప్రస్తుతం ఆమె కోలీవుడ్‌తోపాటు బాలీవుడ్‌లోనూ బిజీ అయ్యారు. గతేడాది 3 సినిమాలతో అలరించిన నయన్ ప్రస్తుతం ఐదు సినిమాలతో బిజీగా ఉన్నారు.



# సాయి పల్లవి అంటే.. సాయి పల్లవే


**ఆమె నటనకు ఫిదా...**

నేచురల్ బ్యూటీ సాయి పల్లవి, శివకార్తికేయన్ జంటగా విశ్వనటుడు కమల్ హాసన్ నిర్మిస్తున్న సినిమా అమరన్. ఈ సినిమా దీపావళి కానుకగా పలు భాషల్లో అక్టోబర్ 31న రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలోనే చిత్ర యూనిట్ ప్రమోషన్స్‌లో జోరు పెంచింది. కానీ.. సాయి పల్లవి ప్రమోషన్స్ అటెండ్ కాకుండా చేసిన పని చూస్తే మీరు గ్రేట్ అనాల్సిందే.. ఇంతకీ సాయి పల్లవి ప్రమోషన్స్‌కి ఎందుకు అటెండ్ కావడం లేదు.. ఇంతకీ సాయి పల్లవి ఎం చేశారంటే.. అమరన్.. ఈ సినిమాని కాశ్మీర్ నేపథ్యంలో శివ్ అరూర్, రాహుల్ సింగ్ రాసిన ఆర్మీ మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత సంఘటనలతో రాసిన 'ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ : ట్రూ స్టోరీస్ ఆఫ్ మోడరన్ మిలిటరీ' పుస్తకం ఆధారంగా యాక్షన్ ఎమోషనల్ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే సాయి పల్లవి తన సోషల్ మీడియా ఖాతాలో ఆసక్తికర సందేశాన్ని పోస్ట్ చేశారు. "అమరన్ కోసం ప్రమోషన్‌లను ప్రారంభించే ముందు నేను నేషనల్ వార్ మెమోరియల్‌ని సందర్శించాలనుకున్నాను. ఈ పవిత్రమైన ఆలయంలో, మన కోసం తమ ప్రాణాలను అర్పించిన ప్రతి బ్రేవ్‌హార్ట్ జ్ఞాపకార్థం వేలకొద్దీ 'ఇటుక లాంటి పలకలు' ఉన్నాయి. మేజర్ ముకుంద్ వరదరాజన్, సిపాయి విక్రమ్ సింగ్ లకు నివాళ్లు తెలుపుతున్నపుడు నా ఒళ్ళు పులకరించి పోయింది" అంటూ పోస్ట్ చేశారు. దీంతో అందరు సాయి పల్లవి గెస్చర్ కి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రెండు పార్టులుగా ఎస్ఎస్ఎంబీ29

**బడ్జెట్ తెలిస్తే షాక్**

తెలుగు సినిమా స్థాయిని మరోసారి ప్రపంచానికి చాటి చెప్పిన స్టార్ డైరెక్టర్లలో టాప్‌లో ఉంటాడు ఎస్ఎస్ రాజమౌళి. ఈ పాన్ ఇండియా దర్శకుడి కాంపౌండ్ నుంచి వచ్చిన బాహుబలి ఫ్రాంచైజీ, ఆర్ఆర్ఆర్ ఏ రేంజ్‌లో గ్లోబల్ బాక్సాఫీస్‌ను షేక్ చేశాయో తెలిసిందే. ఈ రెండు సినిమాలను ఓవర్‌టేక్ చేస్తూ.. తన రికార్డును తానే అధిగమించే భారీ స్కెచ్ వేసుకొని మహేశ్ బాబు హీరోగా ఎస్ఎస్ఎంబీ 29తో ముందుకొస్తున్నాడు జక్కన్న. వచ్చే ఏడాది ప్రారంభంలో సెట్స్‌పైకి వెళ్లనున్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర అప్‌డేట్ ఇప్పుడు మూవీ లవర్స్‌లో జోష్ నింపుతోంది. గ్లోబల్ అడ్వెంచరస్ సినిమాగా రాబోతున్న ఈ చిత్రం రూ.1000 కోట్ల బడ్జెట్‌తో రాబోతుంది. రెండు పార్టులుగా తెరకెక్కనుంది. భారత అత్యంత ఖరీదైన సినిమాగా నిలువబోతుంది. జక్కన్న మహేశ్ బాబుతో ఎలాంటి సినిమాను ప్లాన్ చేస్తున్నాడో చెప్పేందుకు ఈ ఒక్క అప్‌డేట్ చాలు. ఈ సినిమా కోసం మహేశ్‌బాబు ఇప్పటికే మేకోవర్ మార్చుకుని.. లాంగ్ హెయిర్, గడ్డం, పోనీ టెయిల్ లుక్‌లో కనిపిస్తుండగా.. ఈ ఫొటోలు సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి.




Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**